

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :197 | శుక్రవారం నవంబర్ 13, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

ప్రమాదం ఏ రూపంలోనైనా

రావొచ్చు..

ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండండి



- యుద్ధాల తీరు మారుతోంది.. కొత్త ముప్పులపై అప్రమత్తంగా ఉండాలి.
- ఆకస్మిక దాడులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి.
- శత్రువులకు కోలుకునే సమయం ఇవ్వని సామర్థ్యాలు పెంచుకోవాలి.

2లో

ప్రైస్ రిలీజ్‌లు పోయాయ్..

ఇప్పుడంతా ఇన్‌స్టా రీల్స్

మీడియాతో తనకు సుదీర్ఘ అనుబంధముందని మోదీ వెల్లడి.

- జర్నలిజంలో సాంకేతికంగా ఎన్నో మార్పులు.
- ఒకప్పుడు ఓబీ వ్యాన్లు.. ఇప్పుడు మొబైల్ ఫోన్లే వేదికలు.
- గతంలో ప్రైస్ రిలీజ్‌లు.. ఇప్పుడు ఇన్‌స్టా రీల్స్.
- గత 12 ఏళ్లలో 50 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం.
- విజయవంతమైన భారతీయుల కథనాలను ప్రపంచానికి చాటాలి.
- మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించాలని జర్నలిస్టులకు సూచన.



మీడియాతో తనకు సుదీర్ఘ కాలంగా అనుబంధం ఉందన్నారు ప్రధాని మోదీ. మీడియా ప్రపంచంలో సాధ్యం కానిదంటూ ఏదీ లేదన్నారు. విపత్తులు, సంక్షోభాల సమయంలో క్షేత్రస్థాయిలో పనిచేసే రిపోర్టరులు కథనాల కోసం ఎంతదూరమైనా వెళ్తారని ప్రధాని ప్రశంసించారు. దిల్లీలోని భాజపా ప్రధాన కార్యాలయంలో జర్నలిస్టుల కోసం దీపావళి మిలన్ పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మోదీ ప్రసంగించారు.

2లో

అడవిలో బుల్లెట్ గాయాలతో పోలీసుల మృతదేహాలు..



- కిశ్త్వాడ్ జిల్లాలో ఇద్దరు స్పెషల్ పోలీసు ఆఫీసర్లు మృతి.
- విధుల్లో ఉండగా అదృశ్యమైన బాబీ చాంద్, రశ్‌పాల్ కుమార్.
- అటవీ ప్రాంతంలో బుల్లెట్ గాయాలతో మృతదేహాల గుర్తింపు.
- ఘటనాస్థలంలో వారి సర్వీసు తుపాకులు

2లో

నమ్మకమైన వ్యాపార భాగస్వామి ఉంటే

విజయాలు తథ్యం



విశాఖపట్నం: నమ్మకమైన వ్యాపార భాగస్వామి ఉంటే విజయాలు తథ్యమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. తన నాయకత్వంలో 8 సీఐఐ భాగస్వామ్య సదస్సులు జరిగాయని.. తనపై నమ్మకంతో ఎందరో పెట్టుబడులకు ముందుకొచ్చారని చెప్పారు. విశాఖలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన మాట్లాడారు.

- రూ.22.6 లక్షల కోట్లతో 714 పెట్టుబడి ఒప్పందాలు.
- రూ.7.3 లక్షల కోట్ల విలువైన 303 ప్రాజెక్టులు గ్రౌండింగ్.
- పెట్టుబడుల భద్రతకు ప్రత్యేక చట్టం తేవాలని ప్రతిపాదన.
- ఏపీకి 160 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ లక్ష్యం.
- అమరావతిని బ్లూ గ్రీన్ సిటీగా అభివృద్ధి చేస్తాం.

2లో

కూకట్‌పల్లిలో ప్లాట్లకు భారీ ధర..

గజం రూ.2.18 లక్షలు



గజం రూ.2.18 లక్షలు

11 ప్లాట్లతో రూ.33 కోట్ల ఆదాయం

మరో 11 ప్లాట్లకు స్పందన కరవు

2లో

చంద్రబాబు పాలసీ ఆంత్రప్రెన్యూర్స్ కాదు..

ఆంధ్రా ప్రెన్యూర్స్:



2లో

సజ్జనార్ బదిలీ..

హైదరాబాద్ సీపీగా మహేశ్ భగవత్



- హైదరాబాద్ సీపీగా మహేశ్ భగవత్ నియామకం.
- ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్ డీజీగా సజ్జనార్ బదిలీ.
- ఆర్టీసీ ఎండీగా అనిల్ కుమార్.
- జైళ్లశాఖ డీజీగా స్వాతి లక్రా.
- ఉమెన్ సేఫ్టీ వింగ్ డీజీగా సౌమ్య మిశ్రా.
- ఏసీబీ డీజీగా చారు సిన్హా
- గ్రేహౌండ్స్, ఆక్టోపస్ డీజీగా విక్రమ్ సింగ్ మాన్.

- స్టీఫెన్ రవీంద్రకు ట్రాఫిక్, రోడ్, రైల్ సేఫ్టీ బాధ్యతలు.

హైదరాబాద్: రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ సీపీగా ఉన్న సజ్జనర్ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్ డీజీగా బదిలీ అయ్యారు. ఎస్పీఎఫ్ డీజీగా ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. సజ్జనర్ స్థానంలో హైదరాబాద్ సీపీగా మహేశ్ భగవత్ నియమితులయ్యారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్, ఎండీగా అనిల్ కుమార్, జైళ్లశాఖ డీజీగా స్వాతి లక్రా, ఉమెన్ సేఫ్టీ వింగ్ డీజీగా సౌమ్య మిశ్రా, పౌరసరఫరాలశాఖ కమిషనర్‌గా నాగిరెడ్డి, ఏసీబీ డీజీగా చారు సిన్హా, ట్రైనింగ్ అదనపు డీజీగా సంజయ్‌కుమార్ జైన్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ డీజీగా విక్రమ్ సింగ్ మాన్, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్, రైల్ సేఫ్టీ బ్యూరో డైరెక్టర్‌గా స్టీఫెన్ రవీంద్ర, అదనపు డీజీ (లా అండ్ ఆర్డర్)గా అకున్ సబర్వాల్,

2లో



- ఐవీఎఫ్ కేంద్రాలు, వైద్య సంస్థలతో సంబంధాలపై ఆరా.
- ఆర్థిక లావాదేవీలపైనా దర్యాప్తు.
- సికింద్రాబాద్, మల్కాజిగిరిలో 8 ఐవీఎఫ్ కేంద్రాల్లో సోదాలు.
- ఇతర రాష్ట్రాల మహిళలకు డబ్బు ఆశ చూపి అక్రమంగా అండాల సేకరణ.

2లో

జాతీయ రహదారిపై కారు దగ్ధం.. రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్



2లో

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం నవంబర్ 13, 2026

సంపాదకీయం

ఈసీఐ నేరం ఒప్పుకొన్నా న్యాయం జరిగేనా?

ఓటర్ మహాశయులకు, ముఖ్యంగా ఓటర్ జాబితాల నుంచి పేర్ల తొలగింపు బాధితులకు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) దీపావళి కానుక నొకదాన్ని ఇచ్చింది. పండుగకు రెండు రోజుల ముందు జారీ చేసిన ఆదేశంలో-- సర్ ప్రక్రియ అమలు ఇంకా అధికారికంగా పూర్తికాని ఏడు రాష్ట్రాలలోని ఓటర్లకు రాయితీలు కల్పించింది. తద్వారా సర్ వ్యతిరేక ఉద్యమకారులు చేస్తున్న విధానపరమైన డిమాండ్లలో చాలావాటిని ఈసీఐ అంగీకరించింది. సమస్యేమిటంటే ఓటర్ జాబితాల నుంచి పేర్ల తొలగింపునకు గురైన ఓటర్లలో కొద్దిమందికి మినహా అందరికీ దీపావళి డిస్కౌంట్ వోచర్ గడువు ముగిసిపోయింది. నిజం చెప్పాలంటే ఈసీఐ ఆదేశం తన నేరాన్ని అంగీకరించడమే. సర్ పేరిట ఓటర్ జాబితాల నుంచి కోట్లాది ఓటర్ల పేర్లను న్యాయవిరుద్ధంగా తొలగించడమే ఆ అపరాధం. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల మధ్య విభేదాలు బహిర్గతమవడం దరిమిలా విధానపరమైన అవకతవకల విషయమై ఈసీఐ వైఖరిలో మార్పు చోటుచేసుకున్నది.

ఏడు రాష్ట్రాల-- ఢిల్లీ, మహారాష్ట్ర, హర్యానా, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, తెలంగాణ, నాగాలాండ్-- ఎన్నికల ప్రధానాధికారులకు ఈ నెల 6న భారత ఎన్నికల సంఘం రాసిన లేఖ సర్ విషయంలో ఆ రాజ్యాంగ సంస్థ బహిరంగంగా తన నిర్ణయాలను వెనక్కి తీసుకోవడంలో ఒక అత్యంత ముఖ్యమైన ఘట్టం. ఆ ఏడు రాష్ట్రాల ముసాయిదా సర్ ఓటర్ జాబితాల నుంచి పేర్లు తొలగించిన 4.52 కోట్ల మంది ఓటర్లకు అనేక ఉపశమనాలను కల్పించింది. అఖిల భారత స్థాయిలో ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్, డూప్లికేట్' కారణాలతో మొత్తం 13.3 కోట్ల మంది పేర్లను తొలగించడం జరిగింది. ఇప్పుడు ప్రస్తావిత ఏడు రాష్ట్రాలలో ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించేందుకు నిర్దేశించిన గడువును కూడా రద్దు చేశారు. గడువులోగా ఆ ఫారాలను సమర్పించలేకపోయినవారు ఇప్పటికీ వాటిని సమర్పించే వెసులుబాటు ఉన్నది. నివాసం మారినవారు ఫారం--6 సమర్పించడంలో ఉన్న ప్రయాసలకు లోనుకావలిసిన అవసరం లేదు. తమ కొత్త చిరునామా వివరాలను తప్పనిసరిగా తెలియజేయాలి. అలాగే మురికివాడల తొలగింపు వంటి కారణాల వల్ల ఇళ్లు కోల్పోయినవారూ ధ్రువపత్రాల కోసం అధి కారుల చుట్టూ తిరగడం వంటి ప్రయాస పడనవసరం లేదు. బీఎల్ఓలే క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదికను సమర్పిస్తే వారి పేర్లను కూడా ఓటర్ల జాబితాలో చేర్చేలా ఈసీఐ వీలు కల్పించింది. ఈసీఐ ఆదేశంలో విస్తృత ప్రభావం చూపే రెండు ఉపసంహరణలు అంతర్భూతంగా ఉన్నాయి. ఇప్పటివరకూ ఓటర్ల జాబితాల నుంచి అన్యాయంగా తొలగించిన ఏ ఓటర్ పేరు అయినా తిరిగి జాబితాలోకి రావడానికి ఒకే ఒక మార్గం ఉందని ఈసీఐ పట్టుబడుతూవచ్చింది. తాను 'కొత్త ఓటర్'నని తప్పుగా ప్రకటించి ఫారం--6 నింపి సమర్పించాలి. సదరు ఓటర్‌కు ఒక కొత్త ఓటర్ ఫొటో గుర్తింపుకార్డు నెంబర్‌ను కేటాయిస్తారు. ఈ నెంబర్‌తోనే జాబితాలో అతడి పేరును చేర్చుతారు. సదరు ఓటర్ల దరఖాస్తులను ఓటర్ల నమోదు నిబంధనలలోని రూల్ 21(1) ప్రకారం అధికారులు పరిశీలిస్తారు. పొరపాటున లేదా అజాగ్రత్తగా వదిలివేసిన పేర్లను చక్కదిద్దేందుకు ఈఆర్ఓలు తగుచర్యలు తీసుకుంటారు. మరో మార్పు ఏమిటంటే ఓటర్ జాబితాలలో పేర్లను తిరిగి చేర్చిన వారికి పాత ఓటర్ ఫొటో గుర్తింపుకార్డు నెంబర్‌ను ఇవ్వాలని ఈసీఐ నిర్దేశించింది. ఇది స్వాగతించవలసిన విషయం. ఈ రెండు మార్పులు భారత ఎన్నికల సంఘం వైఖరిలో వచ్చిన మార్పులను స్పష్టం చేస్తున్నాయి.

సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలతో ఈసీఐకి తనపై విమర్శలలో వాస్తవికతను గ్రహించడం అనివార్యమయింది. ఢిల్లీలో సర్ ప్రక్రియ తీరుతెన్నులను ప్రశ్నిస్తూ సమాచార హక్కు కార్యకర్తలు అంజలి భరద్వాజ్, అమృతా జోహ్రి దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా 'ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్, డూప్లికేట్' (ఏఎస్‌డీడీ) జాబితాలో ఉన్నవారిని ఫారం 6ను నింపమనడం 'పొరపాటు', 'అసమంజ సత్వం' అవుతుందని సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. 'ఓటర్ జాబితా నుంచి తొలగించిన వ్యక్తులను మళ్లీ ఫారం 6 నింపి కొత్త ఓటర్లుగా దరఖాస్తు చేసుకోవాలని నిర్దేశించడం తప్పుకాదా? ఒక ఓటర్ తన నివాసాన్ని మార్చుకుంటే ఆ కొత్త చిరునామా వివరాలను మాత్రమే తెలియజేసే అవకాశం ఎందుకు ఇవ్వకూడదు? ఎన్యుమరేషన్ ఫారాలను నిర్దేశిత గడువులోగా సమర్పించలేదని ఓటర్ జాబితాల నుంచి తొలగింపునకు గురైన వ్యక్తులు, ఆ తరువాత అదే ఫారాలను సమర్పించే అవకాశం ఎందుకు ఇవ్వకూడదు?' అంటూ ఈసీఐని నిశితంగా ప్రశ్నించింది. సర్ జాబితా నుంచి తొలగించిన ఏఎస్‌డీడీ కేటగిరీ ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారం లేదా ఫారం--8 ద్వారా ఓటర్ జాబితాలో తమ పేరు తిరిగి నమోదు చేసుకునేందుకు అనుమతించాలని ఈసీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది.

సుప్రీంకోర్టు అభ్యంతరాలు, ఆదేశాలకు ఈసీఐ చురుగ్గా ప్రతిస్పందించలేదు. ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేసింది. పైగా ఒక విడ్డూరమైన వివరణ జారీ చేసింది. సర్ ముసాయిదా జాబితాలో పేరు గల్లంతైనవారు ఫారం--6ను సమర్పించడం ద్వారా తిరిగి ఓటరుగా నమోదు చేసుకోవచ్చని ఈసీఐ స్పష్టం చేసింది. ప్రస్తుతం సాగుతున్న సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల ముసాయిదా జాబితాలో పేరు గల్లంతైనవారు ఫారం--6తో పాటు మొదటిసారి ఓటరుగా నమోదు చేసుకుంటున్నామన్న ధ్రువీకరణ కూడా ఇవ్వాల్సి ఉంటుంది. 'పాత ఓటర్లు ఫారం--6 సమర్పించినట్టయితే వారిపై ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 31 కింద చర్యలు తీసుకోవడం ఉండదు. కేవలం చట్టవిరుద్ధంగా, తప్పుడు ధ్రువీకరణలు ఇచ్చినవారే చర్యలు ఎదుర్కోవలసివస్తుంది' అని కూడా ఈసీఐ తన వివరణలో స్పష్టంగా పేర్కొంది. మరింత స్పష్టంగా చెప్పాలంటే, మీరు తప్పుడు ధ్రువీకరణలు ఇస్తున్నారన్న వాస్తవం మాకు తెలుసు. అయినప్పటికీ మిమ్ములను నిబంధనల ప్రకారం శిక్షించం అని ఈసీఐ అభయమిచ్చింది!

ఈసీఐ వైఖరిలో మార్పు సర్ వ్యతిరేక ఉద్యమానికి ఒక నైతిక విజయమే. భారత ఎన్నికల సంఘం పాత తరహాలో ప్రతి ఓటరునూ కలుపుకు వెళ్లే సానుకూల వైఖరితో మాట్లాడుతోంది. ఏమైతేనేం, సర్ లోపభూయిష్ఠంగా ఉన్నదన్న వాస్తవాన్ని ఈసీఐ గుర్తించింది, అంగీకరించింది. అయితే సర్ ప్రక్రియ అమలు ఇప్పటికే పూర్తయిన రాష్ట్రాల్లోని ఓటర్లకు ఈ కొత్త విధానాలను ఉపయోగించుకునేందుకు ఎందుకు అవకాశమివ్వడం లేదు? అన్నది జవాబు లేని ప్రశ్న. ఢిల్లీలో కంటే బెంగళూరులోనే ఎక్కువ మంది ఓటర్ల పేర్లను ఓటర్ జాబితాల నుంచి తొలగించారు. ఈసీఐ సరికొత్తగా కల్పించిన ఉపశమనాల నుంచి బెంగళూరు ఓటర్లు ఎందుకు లబ్ధి పొందడం లేదు? అసలు సర్ జాబితాల నుంచి పెద్ద ఎత్తున తొలగింపులు జరిగిన ఓటర్ జాబితాల ప్రాతిపదికన అసెంబ్లీ ఎన్నికలు పూర్తయిన బిహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల మాటేమిటి? ఆ రాష్ట్రాలలో సర్ వాస్తవంగా పూర్తయింది. మరి ఆ రాష్ట్రాలలో ఇప్పటికే ఫారం--6ను సమర్పించిన వారికి ఏమి జరిగింది? వారికి వారి పాత ఎపిక్ కార్డు నెంబర్‌ను కేటాయిస్తారా? అసలు ప్రశ్న ఏమిటంటే-- ఆ రెండు రాష్ట్రాలు, ఇతర రాష్ట్రాలలో పెద్ద ఎత్తున సంభవించిన ఓట్ల తొలగింపును సరిదిద్దేందుకు ఈసీఐ ప్రత్యేక చొరవ తీసుకుంటుందా? లేక ఈ కొత్త ఆదేశాలను కాగితాలకే పరిమితం చేసి, కేవలం కొద్దిమంది ఓటర్లు మాత్రమే తిరిగి జాబితాలోకి వచ్చారని సుప్రీంకోర్టులో ఒక నివేదిక దాఖలు చేస్తుందా?

సర్ ప్రక్రియ అమలు విధానాలలో పెనుమార్పులు చోటుచేసుకున్నాయి, సందేహం లేదు. అయితే సర్ నిర్మాణాత్మక లక్షణాలు యథాతథంగా ఉన్నాయి. ఇవి సార్వత్రిక వయోజన ఓటుహక్కు అనే ప్రజాస్వామిక సూత్రానికి వ్యతిరేకమైనవి. సవరించిన నిబంధనలు సైతం తమ పేరు ఓటర్ జాబితాలలో ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యతను ఓటర్ పైనే మోపాయి. ఇది ప్రజాస్వామ్య సూత్రాలకే విరుద్ధం కాదా? పైగా తాము ఈ దేశ పౌరులమని నిరూపించుకోవల్సిన బాధ్యత కూడా ఓటర్లదేనని ఆ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. సవరించిన నిబంధనలు, కల్పించిన ఉపశమనాలు ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి వచ్చినప్పటికీ, సర్ అప్రజాస్వామిక ధోరణిలో మార్పు ఉండబోదనడంలో కూడా సందేహం లేదు. ఈసీఐ తాత్కాలికంగా వెనక్కి తగ్గినప్పటికీ ఓటర్ల హక్కులను కాలరాస్తున్న లోపభూయిష్ఠ సర్‌ను పూర్తిగా రద్దు చేసేంతవరకు వీధుల్లో ప్రజల ప్రజాస్వామిక పోరాటాలు అనివార్యమవుతాయి. చెప్పవచ్చినదేమిటంటే, ఈసీఐ తన తప్పు ఒప్పుకున్నదిగానీ ఓటర్లకు సంపూర్ణ న్యాయం జరగలేదు. ఓటర్లకు కొత్తగా కల్పించిన ఉపశమనాలు నేరాన్ని అంగీకరించడం మినహా మరేమీ కావు. ఓట్ల తొలగింపు అన్యాయాన్ని అవి పూర్తిగా తొలగించలేవు. ఎందుకంటే సర్ స్వాభావికంగా న్యాయవిరుద్ధమైనది. దానిని పూర్తిగా రద్దు చేసి సరికొత్తగా ప్రారంభించాలి. ఇది మాత్రమే మన ప్రజాస్వామ్య పురోగతికి దోహదం చేస్తుంది.

ఎడిటర్ చైతన్య

నమ్మకమైన వ్యాపార భాగస్వామి ఉంటే విజయాలు తథ్యం: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

"2024 జూన్ నుంచి రూ.22.6లక్షల కోట్లకు సంబంధించిన 714 ఒప్పందాలు కుదుర్చుకున్నాం. రెండున్నరేళ్లలో పెట్టుబడుల్లో పురోగతి సాధిస్తూ వచ్చాం. రూ.7.3 లక్షల కోట్ల విలువైన 303 ప్రాజెక్టులు గ్రౌండింగ్‌లో ఉన్నాయి. దేశంలోనే మొదటి హైడ్రోజన్ వ్యాలీకి రాష్ట్రం వేదిక. భవిష్యత్తులో కొత్త సంస్కరణలకు తిరుపతి స్పేస్ సిటీ వేదిక కాబోతోంది. త్వరలో డ్రోన్ ఎయిర్‌టాక్సీలు రాబోతున్నాయి. గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుల అభివృద్ధిలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. భారత్ 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకుంది. అందులో 160 గిగావాట్లను ఏపీ అందించబోతోంది" అని సీఎం పేర్కొన్నారు.

పెట్టుబడుల భద్రతా చట్టం చేయాలి.. సీఎం కీలక ప్రతిపాదనలు

ఈ సదస్సులో సీఎం చంద్రబాబు కీలక ప్రతిపాదనలు చేశారు. పెట్టుబడుల భద్రతా చట్టం చేయాలని కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌ను కోరారు. ప్రభుత్వాలు మారినప్పుడు కక్షపూరిత రాజకీయాల నేపథ్యంలో ఇది అవసరమన్నారు. దీనిపై చట్టం చేసి పంపుతామని.. దాన్ని ఆమోదించేలా చూడాలని కేంద్రమంత్రికి సీఎం విన్నవించారు. జాతీయ స్థాయిలో చట్టం చేస్తే మరింత సంతోషిస్తానని చెప్పారు. ఈ తరహా చట్టం చేయగలిగితే అభివృద్ధిలో భారత్ దూసుకెళ్తుందన్నారు.

పేదల అభివృద్ధి కోసం మార్గదర్శి బంగారు కుటుంబం

పేద కుటుంబాలకు ఆర్థిక సాయం వల్ల మరింత చేయూత అందుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. పేదకుటుంబాలకు చేయూత కోసం ఎంబీకే 10-20 పర్సెంట్ ప్రణాళిక తీసుకొచ్చామన్నారు. " పేదల అభివృద్ధి కోసం మార్గదర్శి బంగారు కుటుంబం ప్రతిపాదన తీసుకువస్తున్నా. 20 శాతం బడుగు వర్గాలకు 10శాతం ఉన్నత వర్గాలు చేయూత అందించాలి. దీనివల్ల బడుగు వర్గాల జీవన ప్రమాణాలు మారుతాయి. చేయూత లేకపోతే పేద కుటుంబాలు మరింత పేదరికంలోకి వెళ్తాయి. ఉన్నత వర్గాలు, బడుగు వర్గాలకు మధ్య అంతరం మరింత పెరుగుతుంది. చాలా దేశాలు ఈ విధమైన సమస్యలు ఎదుర్కొంటున్నాయి. సమానత్వం పాటించడం వల్ల కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. సరైన మార్గనిర్దేశం వల్ల ఎంఎస్ఈలు మరింత పుంజుకుంటాయి.

బ్లూ గ్రీన్ సిటీగా అమరావతి

బ్లూ గ్రీన్ సిటీగా అమరావతి రాజధాని నగరాన్ని నిర్మిస్తున్నాం. పారిశ్రామిక వేత్తలు అమరావతిని రెండో నివాసంగా మార్చుకోవాలి. నదుల అనుసంధానం ద్వారా నీరు వచ్చేలా కార్యాచరణ చేపట్టాం. గోదావరి-కావేరి లింక్ ద్వారా 5 రాష్ట్రాల దాహార్తి తీర్చే అవకాశం కల్పించాం. విద్యుత్ గ్రిడ్ లాగే వాటర్ గ్రిడ్ కూడా ఉంటే ప్రజలకు మరింత లబ్ధి చేకూరుతుంది. ఏపీలో 25 సెక్టోరల్ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. తిరుపతిని గ్లోబల్ సెమీకండక్టర్ చిప్ డిజైన్ క్యాపిటల్‌గా చేస్తాం.

ఎస్క్రో ఖాతా ద్వారా ప్రోత్సాహకాలు

పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఎస్క్రో ఖాతా ద్వారా అందిస్తాం. ఇవాళ్టి నుంచే ఎస్క్రో ఖాతా పని చేయడం ప్రారంభిస్తుంది. యాక్సెస్ టూ ఈక్వాలిటీ ఇండెక్స్‌లో ఏపీ రెండో స్థానంలో ఉంది. సామాజిక, ఆర్థిక భద్రతలో కీలక స్థానం దక్కింది. పేదల జీవన ప్రమాణాలు పెంచేలా ప్రభుత్వం పని చేస్తోంది. రూ.9.89 లక్షల కోట్ల విలువైన 303 ఎంవోయూలు చేసుకుంటాం. ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో రూ.50 వేల కోట్ల పెట్టుబడులు లక్ష్యం. అంతరిక్ష రంగానికి విడిగా రూ.25వేల కోట్లు, ఆహారశుద్ధి రంగంలో రూ.30 వేల కోట్లు, దేశ పోర్టు సరకు రవాణాలో 20 శాతం వాటా లక్ష్యంగా పని చేస్తున్నాం. పోర్టుల సామర్థ్యం, రైలు అనుసంధానం, నౌకా నిర్మాణ క్లస్టర్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం." అని చంద్రబాబు అన్నారు.

చంద్రబాబు పాలసీ ఆంత్రప్రెన్యూర్స్ కాదు..

మొదటిపేజీ తరువాయి

విశాఖపట్నం: ముఖ్యమంత్రి చంద్రబాబు పాలసీ 'ఆంత్రప్రెన్యూర్స్ కాదు.. ఆంధ్రాప్రెన్యూర్స్' అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. విశాఖలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొన్న ఆయన.. సమర్థ నాయకత్వం ఉన్న ఆంధ్రప్రదేశ్.. అన్ని రంగాల్లో దూసుకుపోతోందని తెలిపారు. భవిష్యత్ గురించి ముందే ఆలోచించడం చంద్రబాబు ప్రత్యేకత అని, ఒక విజన్ చేశారంటే.. విజయం సాధించేంత వరకు వదిలిపెట్టరని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న మరో అవకాశం డబుల్ ఇంజిన్ సర్కార్ అని అన్నారు. చంద్రబాబు, పవన్, లోకేశ్ సమర్థ నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి దిశగా ముందుకు వెళ్తోందని చెప్పారు.

"విశాఖను ఆర్థికాభివృద్ధి ప్రాంతంగా తీర్చిదిద్దబోతున్నాం. ఆర్థికాభివృద్ధికి దేశంలో అనేక సంస్కరణలు వస్తున్నాయి. ప్రధాని మోదీ నాయకత్వంలో గత 12 ఏళ్లుగా దేశాభివృద్ధి పరుగులు పెడుతోంది. మరోవైపు చంద్రబాబు నాయకత్వాన్ని చాలా దగ్గరి నుంచి చూస్తున్నా. నిత్య విద్యార్థిగా ఉంటూ.. కొత్త విషయాలు నేర్చుకుంటారు. సంస్కరణల అమలులో విశ్రాంతి, విరామం లేకుండా పని చేస్తారు. ఐటీ గురించి ఎవరికీ తెలియని సమయంలోనే చంద్రబాబు దాని గురించి మాట్లాడేవారు." అని రామ్మోహన్ నాయుడు అన్నారు.

జాతీయ రహదారిపై కారు దగ్ధం.. రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్

మొదటిపేజీ తరువాయి

స్టేషన్ ఘన్‌పూర్: జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ వద్ద జాతీయ రహదారిపై కారు దగ్ధమైంది. జనగామ నుంచి హనుమకొండ వైపు వెళ్తున్న కారులో డీజిల్ లీకై ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇంజిన్ నుంచి పొగలు రావడాన్ని గమనించిన డ్రైవర్ కారు నిలిపివేయడంతో.. అందులో ఉన్న ఇద్దరు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. క్షణాల్లోనే మంటలు వ్యాపించి, కారు మొత్తం పూర్తిగా దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. అగ్ని ప్రమాద ఘటనతో జాతీయ రహదారిపై రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

కూకట్‌పల్లిలో ఓపెన్ ప్లాట్ల బహిరంగ వేలం.. గజం రూ.2.18లక్షలు

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్: నగరంలోని కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు (కేపీహెచ్‌బీ)లో ఓపెన్ ప్లాట్లు భారీ ధర పలికాయి. తెలంగాణ హౌసింగ్ బోర్డు గురువారం నిర్వహించిన వేలంలో కేపీహెచ్‌బీ 15వ ఫేజ్‌లో గజానికి గరిష్ఠంగా రూ.2.18లక్షల ధర పలికింది. 11 ప్లాట్ల బహిరంగ వేలంతో హౌసింగ్ బోర్డుకు రూ.33 కోట్ల ఆదాయం సమకూరింది. మరో 11 ప్లాట్లకు స్పందన రాకపోవడంతో వేలం నిర్వహించలేదు.

ప్రెస్ రిలీజ్‌లు పోయాయ్.. ఇప్పుడంతా ఇన్‌స్టా రీల్స్: మోదీ

మొదటిపేజీ తరువాయి

"విలేకరులతో నాకు సుదీర్ఘకాల అనుబంధం ఉంది. భాజపాలో చేరిన తొలినాళ్లలో మీడియా ఈవెంట్ల కోసం కుర్చీలు వేసే బాధ్యత నాదే. గడిచిన కొన్నేళ్లలో జర్నలిజంలో ఎన్నో మార్పులు వచ్చాయి. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి జరిగింది. ఒకప్పుడు మీడియా సమావేశాల ప్రసారం కోసం అవుట్‌సైడ్ బ్రాడ్‌కాస్ట్ వ్యాన్లను ఉపయోగించేవారు. ఇప్పుడు మొబైల్ ఫోనే ఈ వాహనంగా మారిపోయింది. గతంలో పత్రికా ప్రకటనలు (ప్రెస్ రిలీజ్‌లు) ఇచ్చేవారు. ఇప్పుడు సామాజిక మాధ్యమాల విస్తృతితో అన్నీ ఇన్‌స్టా రీల్స్‌లోనే తెలిసిపోతున్నాయి" అని మోదీ వివరించారు.

ఈ సందర్భంగా దేశాభివృద్ధి కోసం తమ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రధాని వివరించారు. పేదరిక నిర్మూలన కోసం కృషి చేసినట్లు పేర్కొన్నారు. "ఒకప్పుడు గరీబీ హఠావో వంటి నినాదాలు వినిపించేవి. కానీ, మా ప్రభుత్వం గత 12 ఏళ్లలో 50 కోట్ల మందిని దారిద్ర్య రేఖ నుంచి బయటపడేసింది" అని మోదీ వెల్లడించారు. దేశంలో అసాధారణ విజయాలు సాధించినవారు ఎంతోమంది ఉన్నారని.. వారి విజయ గాథలను ప్రపంచానికి తెలియజేయాలని విలేకరులను కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.

ప్రమాదం ఏ రూపంలోనైనా రావొచ్చు.. ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండండి: రాజ్‌నాథ్ సింగ్

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: యుద్ధాల తీరు మారుతున్న నేపథ్యంలో ఏ రూపంలోనైనా ముప్పు పొంచి ఉండొచ్చని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. వాటిని ఎదుర్కొనేందుకు, ఆకస్మిక దాడులు నిర్వహించేందుకు సర్వసన్నద్ధంగా ఉండాలని సైన్యానికి పిలుపునిచ్చారు. దిల్లీలో నిర్వహించిన వైమానిక దళ కమాండర్ల సమావేశంలో (ఖూఖీ జశీఎఝఅనవతీం వీవవ్) ఆయన మాట్లాడారు. రక్షణ, ప్రతిదాడుల విషయంలో అధునాతన పద్ధతులను బలోపేతం చేసుకోవాల్సిన అవసరముందన్నారు. నిఘా, పర్యవేక్షణ సామర్థ్యాలను నిరంతరం పెంచుకోవాలని, ముప్పును ముందే పసిగట్టి నష్టం సంభవించకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని దిశా నిర్దేశం చేశారు.

"శత్రువులు కోలుకోవడానికి సమయం ఇవ్వని సామర్థ్యాలను మన రక్షణ దళాలు పెంపొందించుకోవాలి. శత్రువులు ఉన్నపళంగా దాడి చేసినా.. వారి వ్యూహంలో చిక్కుకోకుండా ముందే అప్రమత్తమయ్యేలా బలంగా మారాలి. మన చర్యలు వారి ఊహకందని విధంగా ఉండాలి. గూఢచార, నిఘా యంత్రాంగాలను మరింత బలోపేతం చేసుకోవాలి. ఎలాంటి సవాలునైనా ఎదుర్కొనేందుకు ప్రతిక్షణం సిద్ధంగా ఉండాలి" అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్- రష్యా, ఇజ్రాయెల్- హమాస్ యుద్ధాల గురించి ఆయన ప్రస్తావించారు.

ఆధునిక యుద్ధాల్లో రైఫిళ్ల కంటే.. డ్రోన్లు, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్‌కు ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. ఆత్మాహుతి డ్రోన్లు (కాముకాజి), నిఘా డ్రోన్ల వల్ల తలెత్తే సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. సైబర్ యుద్ధాలు, అంతరిక్షంలోనే ఆయుధాలను మోహరించి శత్రువులపై దాడి చేయడం లాంటి అత్యాధునిక యుద్ధ రీతుల కోసం ప్రత్యేక విధానాలను అభివృద్ధి చేయాలని వైమానిక దళానికి పిలుపునిచ్చారు.

అడవిలో బుల్లెట్ గాయాలతో పోలీసుల మృతదేహాలు..

మొదటిపేజీ తరువాయి

జమ్మూకశ్మీర్‌లో ఇద్దరు స్పెషల్ పోలీసు ఆఫీసర్లు అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోవడం కలకలం రేపింది. కిశ్త్‌వాడ్ జిల్లాలో నిన్న (నవంబరు 11) విధులు నిర్వర్తిస్తూ అదృశ్యమైన వీరు.. గురువారం ఉదయం అటవీ ప్రాంతంలో విగతజీవులుగా కన్పించారు. వారి శరీరంపై బుల్లెట్ గాయాలున్నట్లు అధికారులు వెల్లడించారు.

స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్‌నకు చెందిన బాబీ చాంద్ (57), రశ్‌పాల్ కుమార్ (45).. బుధవారం మధ్యాహ్నం తమ క్యాంప్ నుంచి ధర్నా-మర్వా ప్రాంతంలోని ఆర్మీ పోస్ట్‌కు బయల్దేరారు. మార్గమధ్యంలో మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో వీరికి దచన్ అటవీ ప్రాంతం నుంచి శబ్దాలు వినిపించాయి. దీంతో అటుగా వెళ్లిన వీరిద్దరూ మళ్లీ తిరిగిరాలేదు. అదే సమయంలో మొబైల్ నెట్‌వర్క్ సర్వీసులు కూడా పనిచేయకపోవడం గమనార్హం.

వీరు అదృశ్యమైనట్లు నిర్ధరించుకున్న ఆర్మీ బలగాలు అటవీ ప్రాంతంలో ముమ్మర గాలింపు చేపట్టాయి. ఈ క్రమంలోనే గురువారం ఉదయం వీరి మృతదేహాలను భద్రతా సిబ్బంది గుర్తించారు. ఘటనాస్థలంలో పోలీసు ఆఫీసర్ల సర్వీసు తుపాకులు కన్పించలేదని అధికారులు వెల్లడించారు. దీంతో ఉగ్రకోణం ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఉగ్రవాదులు వీరిని కిడ్నాప్ చేసి హత్య చేసి ఉండొచ్చని అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో నిర్బంధ తనిఖీలు చేపట్టినట్లు వెల్లడించారు. కాగా.. జమ్మూకశ్మీర్‌లోని కుల్గామ్ జిల్లాలో నిన్న సీఆర్పీఎఫ్ శిబిరంపై ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. బుధవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో మోటార్ సైకిళ్లపై వచ్చిన ఇద్దరు ఉగ్రవాదులు చెక్‌పోస్ట్ వద్ద ఉన్న సీఆర్పీఎఫ్ సిబ్బందిపై కాల్పులు జరిపి పరారయ్యారు. దాదాపు అదే సమయంలో కిశ్త్‌వాడ్‌లో పోలీసులు అదృశ్యమై ప్రాణాలు కోల్పోవడం గమనార్హం. ఈ రెండు ఘటనలకు ఏదైనా సంబంధం ఉందా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

సజ్జనర్ బదిలీ.. హైదరాబాద్ సీపీగా మహేశ్ భగవత్

మొదటిపేజీ తరువాయి

ఏసీబీ డైరెక్టర్‌గా ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి, మల్టీ జోన్-1 ఐజీగా కార్తికేయ, రైల్వేస్ ఐజీగా కె.రమేశ్ నాయుడు, టీజీ-టీమార్స్‌లో జాయింట్ డైరెక్టర్ (రోడ్ సేఫ్టీ)గా జోయల్ డేవిస్, జోన్-7 డీఐజీగా జి.చందన దీప్తి, జోన్-2 డీఐజీగా కె.నారాయణ నాయక్, డీఐజీ కో-ఆర్డినేషన్, జోన్-6 డీఐజీగా ఎల్.ఎస్.చౌహన్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. డీఐజీ ఇంటెలిజెన్స్‌గా ఆర్.భాస్కర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు.

అక్రమంగా మహిళల అండాల సేకరణ.. పోలీసు కస్టడీకి నిందితులు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర చర్చనీయాంశమైన మహిళల అండాల అక్రమ సేకరణ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. నిందితులను మల్కాజిగిరి పోలీసులు 5 రోజుల కస్టడీకి తీసుకున్నారు. అండాల సేకరణ నెట్‌వర్క్‌పై దృష్టి పెట్టారు. మహిళలను తీసుకువచ్చిన ఏజెంట్లు, మధ్యవర్తుల పాత్రపై విచారణ చేపట్టారు. ఐవీఎఫ్ కేంద్రాలు, వైద్య సంస్థలకున్న సంబంధాలపై ఆరా తీస్తున్నారు. ఈ వ్యవహారంలో జరిగిన ఆర్థికలావాదేవీలపైనా దృష్టి సారించారు. సికింద్రాబాద్, మల్కాజిగిరిలోని 8 ఐవీఎఫ్ కేంద్రాలకు సంబంధాలున్నట్లు గుర్తించారు. వాటిల్లో సోదాలు నిర్వహించి కీలక సమాచారం సేకరించారు. ఇతర రాష్ట్రాల నుంచి అమాయక మహిళలను తీసుకొచ్చి వారికి డబ్బు ఆశ చూపి వారి నుంచి నిబంధనలకు విరుద్ధంగా అండాలను సేకరిస్తున్న ముఠాను రాష్ట్ర పోలీసులు ఇటీవల హైదరాబాద్ కేంద్రంగా గుర్తించిన విషయం తెలిసిందే.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం నవంబర్ 13, 2026

శిశు మందిర్ పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం దారుణం

కార్పొరేట్ కు ధీటుగా విద్యా సేవలందిస్తున్న శిశు మందిర్
ఎంతో మంది పేదలకు విద్యను అందిస్తున్న శిశు మందిర్ లు
చదువుతోపాటు సంస్కారం, క్రమశిక్షణ, దేశభక్తి, నైతిక విలువల బోధన శిశు మందిర్ సొంతం
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
కరీనగర్ శిశు మందిర్‌లో విభాగ్ స్థాయి సమావేశాలు
నిర్వహణకు హాజరైన కేంద్ర మంత్రి

కరీంనగర్ నవంబర్ 12 జన తెలంగాణ

కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా విద్యను అందిస్తున్న సరస్వతి శిశు మందిర్ విద్యాలయాలపట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. దేశంలో ఎంతో మంది పేదలకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి ఉన్నతికి తోడ్పాటు అందిస్తున్న సరస్వతి శిశు మందిర్ లపట్ల పాలకులు రాజకీయ ధోరణితో వ్యవహరించడం దుర్మార్గమన్నారు.

గురువారం రోజు కరినగర్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో విభాగ్ స్థాయి సమావేశాలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశాలకు దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన మంత్రి లింగం సుధాకర్ రెడ్డి పాల్గొని, సమావేశంలో విద్యా సంబంధిత అంశాలు, విద్యార్థుల సమగ్ర వికాసం, ఆచార్యుల బాధ్యతలు, పాఠశాలల అభివృద్ధి తదితర విషయాలపై విలువైన మార్గదర్శనం చేశారు.

ఈ సందర్భంగా కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సమావేశంలో పాల్గొన్న విద్యావేత్తలతో చర్చించి విలువైన సూచనలు చేశారు. విద్యార్థుల్లో విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ, దేశభక్తి వంటి సద్గుణాలను పెంపొందించడంలో శిశు మందిర్ విద్యావిధానం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణ, సంస్కారం అలవడేలా చర్యలు తీసుకుంటోందన్నారు. శిశు మందిర్ లో విద్యను అభ్యసించిన ఎంతో మంది విద్యార్థులు నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు. సరస్వతి శిశు మందిర్ విద్యాలయాలు దేశభక్తి, క్రమశిక్షణ, నైతిక విలువలకు పట్టుగొమ్మలని కొనియాడారు. విద్యా విలువలను పెంపొందిస్తూ సమాజానికి గొప్ప నైతిక విలువలను అందిస్తూ అంకిత భావంతో పనిచేస్తున్న సరస్వతి శిశు మందిర్ విద్యాలయాల పట్ల రాష్ట్ర పాలకులు చిన్న చూపు చూడం సహించిరానిదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ముక్కాల సీతారాములు, పాక సత్యనారాయణ, నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, తేళ్ల రాజమౌళి, ప్రధానోపాధ్యాయులు మోర రణదీర్, ఎలగందుల సత్యనారాయణ, బండారి కరుణాకర్, సాంబ శివరావు, కాటం రవీందర్ మరియు వివిధ పాఠశాలల ప్రతినిధులు, ఆచార్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇక తెలంగాణలో భారత్ విస్తార్ సేవలు

- తెలుగులోనే రైతులకు అందుబాటులోకి ఏఐ ఆధారిత వ్యవసాయ సలహాలు
- వ్యవసాయ శాఖ -- ఎన్ఐఎస్‌జీ మధ్య అవగాహన ఒప్పందం
- భారత్ విస్తార్ ద్వారా ఆరు కీలక వ్యవసాయ సేవలు ఒకే వేదికపైకి
- రైతుల పెట్టుబడి వ్యయం తగ్గించి, దిగుబడులు.. ఆదాయం పెంచడమే లక్ష్యం: మంత్రి తుమ్మల

హైదరాబాద్, నవంబర్ 12 జన తెలంగాణ

వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తూ, తెలంగాణ రైతులకు కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ -- ఏఐ) ఆధారిత సేవలను వారి మాతృభాష తెలుగులోనే అందుబాటులోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఏఐ ఆధారిత జాతీయ వ్యవసాయ డిజిటల్ వేదిక 'భారత్ విస్తార్' (ƊiAgri-AI)తో తెలంగాణను అనుసంధానించేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్మార్ట్ గవర్నమెంట్ (ఎన్ఐఎస్‌జీ) మధ్య గురువారం సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ సమక్షంలో ఒప్పందం జరిగింది.

సాంకేతికతతో వ్యవసాయంలో సమూల మార్పులు తీసుకురావాలి: మంత్రి తుమ్మల

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరువ చేయడం ద్వారా సాగు వ్యయాన్ని తగ్గించి, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చవచ్చని పేర్కొన్నారు. పంట సాగులో రైతులు ఎదుర్కొనే సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి, శాస్త్రీయమైన సూచనలు అందిస్తే చీడపీడలు, తెగుళ్లు పంట మొత్తం విస్తరించకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టవచ్చని తెలిపారు.

వాతావరణ పరిస్థితులు, నేల స్వభావం, పంట రకం, సాగు సమయం, మార్కెట్ ధరలను విశ్లేషించి రైతులకు అవసరమైన సమయంలో కచ్చితమైన సలహాలు అందించడంలో కృత్రిమ మేధ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. రైతులు ఎరువులు, పురుగుమందులు, ఇతర వ్యవసాయ ఇన్‌పుట్‌లను అవసరానికి మించి వినియోగించకుండా, సరైన మోతాదులో ఉపయోగించేలా సాంకేతిక సలహాలు అందితే పెట్టుబడి వ్యయం తగ్గడంతో పాటు దిగుబడులు, ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందని వివరించారు.

తెలంగాణలోని ప్రాంతీయ వాతావరణ పరిస్థితులు, నేలల స్వభావం, పంటల వైవిధ్యం, స్థానిక సాగు పద్ధతులు, మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని భారత్ విస్తార్ వేదికను రాష్ట్ర రైతులకు మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలకు అదనంగా తెలంగాణకు సంబంధించిన వ్యవసాయ పథకాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, పంటల సాగు విధానాలు, శాస్త్రీయ సలహాలు కూడా ఈ వేదికలో అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

భారత్ విస్తార్ అంటే ఏమిటి?

భారత్ విస్తార్ (ఎఅఱీఱుశ్రీశ్రీఎ ×త్రవస్త్రతీఖ్‌వఎ ూాఎర్‌వవ్ శీ ూాఎఱవంం ూాస్త్రతీఅఎబఱశ్రీబతీఖ్రశ్రీ =వంశీబతీఎవం) అనేది కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ రూపొందించిన కృత్రిమ మేధ ఆధారిత జాతీయ డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్. దేశవ్యాప్తంగా వ్యవసాయానికి సంబంధించిన వివిధ ప్రభుత్వ వ్యవస్థలు, శాస్త్రీయ పరిశోధనా సంస్థలు, వాతావరణ విభాగాలు, మార్కెట్ సమాచార వ్యవస్థలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి రైతులకు సమగ్ర సమాచారాన్ని అందించడమే దీని ప్రధాన ఉద్దేశం.

సాధారణంగా రైతులు పంటల సాగు, వాతావరణం, ఎరువుల వినియోగం, చీడపీడల నివారణ, మార్కెట్ ధరలు, ప్రభుత్వ పథకాల సమాచారం కోసం వివిధ కార్యాలయాలు, వెబ్‌సైట్లు, యాప్‌లపై ఆధారపడాల్సి వస్తుంది. ఈ సమస్యకు పరిష్కారంగా భారత్ విస్తార్ ఒకే డిజిటల్ వేదిక ద్వారా అవసరమైన సమాచారాన్ని అందిస్తుంది.

ఈ వేదికలో పొందుపరిచిన 'భారతి' (ƊiAgri-AI×) అనే కృత్రిమ మేధ ఆధారిత వాయిస్ అసిస్టెంట్ రైతులతో సంభాషిస్తూ వారి ప్రశ్నలకు సమాధానాలు అందిస్తుంది. రైతులు తమకు ఎదురైన సమస్యలను వారి మాతృభాషలో మాట్లాడి లేదా టైప్ చేసి అడగవచ్చు. రైతు అడిగిన ప్రశ్నను విశ్లేషించి, అందుబాటులో ఉన్న శాస్త్రీయ సమాచారం, ప్రభుత్వ డేటా ఆధారంగా అవసరమైన సూచనలు అందించడం దీని ప్రత్యేకత.

భారత్ విస్తార్ ద్వారా రైతులకు ఆరు కీలక సేవలు

1. పంటల సాగుపై శాస్త్రీయ సలహాలు: ఏ ప్రాంతంలో ఏ పంట సాగు చేయాలి? ఎప్పుడు విత్తుకోవాలి? ఏ రకమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలి? ఎరువులు, నీటి యాజమాన్యాన్ని ఎలా నిర్వహించాలి? వంటి అంశాలపై భారత వ్యవసాయ పరిశోధనా మండలి (×జూ=) అందించే శాస్త్రీయ పరిజ్ఞానం ఆధారంగా రైతులకు సూచనలు లభిస్తాయి.



2. వాతావరణ సమాచారం, ముందస్తు హెచ్చరికలు: భారత వాతావరణ శాఖ (×వీణ) సమాచారాన్ని అనుసంధానం చేసి వర్షపాతం, ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పులు, ప్రతికూల వాతావరణ పరిస్థితులపై ముందస్తు సమాచారం అందుతుంది. దీనివల్ల రైతులు విత్తనాలు వేయడం, సాగునీరు అందించడం, పంట కోత వంటి పనులను వాతావరణానికి అనుగుణంగా ప్రణాళిక చేసుకోవచ్చు.

3. చీడపీడలు, తెగుళ్ల గుర్తింపు: పంటలకు వచ్చే చీడపీడలు, తెగుళ్లను గుర్తించి నివారణ చర్యలపై సలహాలు పొందవచ్చు. పంటకు సంబంధించిన ఫొటోలను పంపించడం ద్వారా అందుబాటులో ఉన్న ఏఐ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానంతో సమస్యను విశ్లేషించి తగిన సూచనలు పొందే అవకాశం ఉంటుంది. నేషనల్ పెస్ట్ సర్వైలెన్స్ సిస్టమ్ (ఛీూూ) సమాచారాన్ని కూడా ఈ వ్యవస్థ వినియోగిస్తుంది.

4. నేల ఆరోగ్యం, ఎరువుల వినియోగంపై సూచనలు: సాయిల్ హెల్త్ కార్డులు, నేల పరీక్షల సమాచారాన్ని ఆధారంగా చేసుకుని నేలలోని పోషకాల స్థితి, పంటకు అవసరమైన ఎరువుల వినియోగం, పోషకాల యాజమాన్యంపై సూచనలు అందుతాయి. దీనివల్ల అనవసర ఎరువుల వినియోగాన్ని తగ్గించి సాగు ఖర్చును నియంత్రించవచ్చు.

5. మార్కెట్ ధరలు, విక్రయ సమాచారం: అగ్రిమార్కెట్ నెట్ (ూస్త్రఖ్మితీఎఅవ్) ద్వారా వివిధ వ్యవసాయ మార్కెట్లలో పంటల ధరలు, మార్కెట్ పరిస్థితుల సమాచారం అందుతుంది. రైతులు తమ ఉత్పత్తులను ఎక్కడ, ఎప్పుడు విక్రయించాలనే విషయంలో మెరుగైన నిర్ణయాలు తీసుకునేందుకు ఇది దోహదపడుతుంది.

6. ప్రభుత్వ పథకాలు, లబ్ధి వివరాలు: పీఎం-కిసాన్, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, సాయిల్ హెల్త్ కార్డు, కిసాన్ క్రెడిట్ కార్డు తదితర కేంద్ర ప్రభుత్వ పథకాల వివరాలు, అర్హతలు, దరఖాస్తుల స్థితి, లబ్ధి వివరాలను ఒకే వేదికపై తెలుసుకోవచ్చు. ఫిర్యాదుల నమోదు, వాటి పరిష్కార స్థితిని కూడా తెలుసుకునే సదుపాయాలు దశలవారీగా అందుబాటులోకి వస్తాయి.

నాలుగు మాధ్యమాల్లో తెలుగు సేవలు

తెలంగాణ రైతులు సులభంగా ఈ సేవలను వినియోగించుకునేలా ఎన్ఐఎస్‌జీ సహకారంతో నాలుగు ప్రధాన మాధ్యమాల్లో భారత్ విస్తార్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది.

- హెల్ప్‌లైన్ -- 155261: ఫోన్ ద్వారా వాయిస్ బాట్ సహాయంతో రైతులు వ్యవసాయ సందేహాలను అడిగి తెలుసుకునే అవకాశం ఉంటుంది. తెలుగు వాయిస్ సేవలను అందుబాటులోకి తీసుకురావడంపై చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి.

- వెబ్ పోర్టల్, మొబైల్ యాప్: రైతులు తమ మొబైల్ ఫోన్ల ద్వారా చాట్‌బాట్‌ను వినియోగించుకుని వ్యవసాయ సమాచారం, సలహాలు పొందేలా ప్రత్యేక రాష్ట్రస్థాయి పోర్టల్, తెలుగు యాప్‌ను ఎంఓయూ కుదిరిన 15 నుంచి 21 రోజుల్లో అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

- వాట్సాప్ చాట్‌బాట్: వాట్సాప్ ద్వారా రైతులు తమ సందేహాలను పంపించి సమాధానాలు పొందే సదుపాయాన్ని 45 నుంచి 60 రోజుల్లో ప్రారంభించేందుకు ప్రణాళిక రూపొందించారు.

- ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్: తెలుగు వాయిస్ బాట్‌తో కూడిన ప్రత్యేక సేవా నంబర్‌ను కేంద్ర ప్రభుత్వ అనుమతుల అనంతరం ప్రారంభించనున్నారు.

దీంతో స్మార్ట్ ఫోన్ ఉన్న రైతులే కాకుండా సాధారణ ఫోన్ వినియోగించే రైతులు కూడా వాయిస్ కాల్ ద్వారా వ్యవసాయ సలహాలు పొందే అవకాశం ఉంటుంది. రైతులు ఏ మాధ్యమం ద్వారా సంప్రదించినా ఒకే సమగ్ర వ్యవస్థ నుంచి విశ్వసనీయమైన సమాచారాన్ని పొందేలా ఈ సేవలను అనుసంధానం చేయనున్నారు.

కేంద్ర, రాష్ట్ర నిధులతో భారత్ విస్తార్ అమలు

భారత్ విస్తార్ జాతీయ వేదికలో భాగస్వామ్యం కావడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి సమ్మతి తెలియజేసింది. 2026--27 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (=ఖవ్) కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల భాగస్వామ్యంతో భారత్ విస్తార్ అనుసంధాన ప్రక్రియను చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన డీపీఆర్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

నాలుగు దశల్లో అమలు

భారత్ విస్తార్ సేవలను తెలంగాణలో సమర్థవంతంగా అమలు చేసేందుకు నాలుగు దశల్లో కార్యాచరణ రూపొందించారు. మొదటి దశలో ఇప్పటికే సిద్ధంగా ఉన్న జాతీయ చాట్‌బాట్, వాయిస్ బాట్ సేవలను తెలుగులో అందుబాటులోకి తీసుకురానున్నారు. రెండో దశలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, ఉత్తర్వులు, పంటల సాగుకు సంబంధించిన సలహాలు, స్థానిక వ్యవసాయ సమాచారాన్ని అనుసంధానం చేస్తారు.

మూడో దశలో రైతుల దరఖాస్తులు, పథకాల లబ్ధి, చెల్లింపులు, ఫిర్యాదుల స్థితి వంటి వివరాలను రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థలతో అనుసంధానం చేస్తారు. నాలుగో దశలో రైతుల సమ్మతి, సమాచార భద్రతకు సంబంధించిన నిబంధనలను పాటిస్తూ వ్యవసాయ శాఖ అనుమతించిన సమాచారాన్ని మరింత విస్తృతంగా అనుసంధానం చేస్తారు.

ఇప్పటికే అందుబాటులో ఉన్న జాతీయ డిజిటల్ వేదికను వినియోగించుకోవడం వల్ల కొత్త వ్యవస్థను మొదటి నుంచి అభివృద్ధి చేయాల్సిన అవసరం లేకుండా తక్కువ సమయంలో రైతులకు సేవలను అందించవచ్చని అధికారులు తెలిపారు. రాబోయే ఆరు నెలల నుంచి ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ శాఖ సర్కులర్లు, స్థానిక అవసరాలకు సంబంధించిన ప్రత్యేక సేవలను దశలవారీగా ఈ వేదికలో చేర్చనున్నారు.

ఈ మొత్తం ప్రక్రియలో సమాచారానికి సంబంధించిన నిర్ణయాలు, అనుమతులు, యాజమాన్యం వ్యవసాయ శాఖ పరిధిలోనే ఉంటాయని, ఎన్ఐఎస్‌జీ సంస్థ సాంకేతిక సహకారం, వ్యవస్థల అనుసంధానం, అమలు సమన్వయ బాధ్యతలను నిర్వహిస్తుందని అధికారులు స్పష్టం చేశారు. ఇందుకోసం వ్యవసాయ శాఖ తరఫున నోడల్ అధికారిని నియమించి, రాష్ట్రానికి సంబంధించిన సమాచారాన్ని ధ్రువీకరించి అందించనున్నారు.

రైతు ముంగిటకే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం

వ్యవసాయ రంగంలో సమాచారాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావడం, రైతులు సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకునేలా చేయడం భారత్ విస్తార్ ప్రధాన లక్ష్యం. ముఖ్యంగా స్థానిక భాషలో వాయిస్ ఆధారిత సేవలు అందుబాటులోకి రావడం వల్ల సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన తక్కువగా ఉన్న చిన్న, సన్నకారు రైతులకు కూడా ప్రయోజనం కలుగుతుంది. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు అందించే సలహాలకు డిజిటల్ సాంకేతికతను జోడించడం ద్వారా రైతులకు నిరంతర సమాచార సేవలు అందుబాటులోకి వస్తాయని మంత్రి తెలిపారు.

కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ (వీవఱ్) ప్రోత్సాహంతో 2002లో ఏర్పాటు చేయబడిన ఎన్ఐఎస్‌జీ హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న లాభాపేక్షలేని సంస్థ. ప్రభుత్వ రంగంలో ఈ-గవర్నెన్స్ ప్రాజెక్టుల రూపకల్పన, అమలు, సాంకేతిక సహకారంలో ఈ సంస్థకు విస్తృత అనుభవం ఉందని అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్ ఐఏఎస్, వ్యవసాయ శాఖ సంచాలకులు బి. గోపి ఐఏఎస్, ఇతర ఉన్నతాధికారులు, ఎన్ఐఎస్‌జీ సీనియర్ జనరల్ మేనేజర్ షేక్ రషీద్ భాష తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటుంది

బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్ నవంబర్ 12 జన తెలంగాణ



రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటుందనీ మండిపడ్డారు
ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్ల 6 లక్షల మంది క్యాబ్ డ్రైవర్లు ఇబ్బందుల్లో ఉన్నారు.
కేటీఆర్ ఐటీ మంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రానికి అనేక పరిశ్రమలు వచ్చాయి.
ధనార్జనే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాలన చేస్తుందనీ ఆరోపించారు
వియత్నాంకు చెందిన
గ్రీన్ మొబిలిటీ క్యాబ్ లు ఇండియాలో లాంచ్ చేశారు.
గ్రీన్ మొబిలిటీ క్యాబ్ లు హైదరాబాద్ లో నెల రోజుల నుంచి తిరుగుతున్నాయనీ
గ్రీన్ మొబిలిటీ క్యాబ్ లు రావడంతో మన క్యాబ్ డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారు.
టామ్ కామ్ కంపెనీలో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేశారు.
ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేశారు.
ఆటో డ్రైవర్లకు రేటు కార్డు ఇచ్చినట్లే.... క్యాబ్ డ్రైవర్లకు రేటు కార్డు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు
గ్రీన్ మొబిలిటీ క్యాబ్ కిలో మీటర్ కు 8 రూపాయలు తీసుకుంటున్నారు.
రేటు తక్కువ ఉన్నా క్యాబ్ నే కస్టమర్లు బుక్ చేసుకుంటారన్నారు
గ్రీన్ మొబిలిటీ కంపెనీకి తెలంగాణలో పర్మిషన్ ఇచ్చింది ఎవరు....?
ూ×జజ కార్యాలయంలో మూటలు ఒప్పజెప్పి గ్రీన్ మొబిలిటీ కంపెనీ తెలంగాణకు వచ్చిందనీ
6 లక్షల మంది క్యాబ్ డ్రైవర్ల నోట్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మట్టి కొట్టింది.
గ్రీన్ మొబిలిటీ కంపెనీ తెలంగాణకు రావడంతో లక్షలాది మంది క్యాబ్ డ్రైవర్లు రోడ్డున పడ్డారనీ ఆరోపించారు
గ్రీన్ మొబిలిటీ కంపెనీని మంత్రి పొన్నం ప్రభాకర్ ఎందుకు అడ్డుకోలేదు....?
గ్రీన్ మొబిలిటీ కంపెనీ బెంగుళూరుకు రావడంతో గొడవ జరుగుతుందనీ
గ్రీన్ మొబిలిటీ ఢిల్లీకి రావడంతో ఆందోళన చేస్తున్నారనీ
గ్రీన్ మొబిలిటీ క్యాబ్ ను పార్టనర్ షిప్ పేరుతో నగరంలో నడిపిస్తున్నారు.
గ్రీన్ మొబిలిటీ కంపెనీ +ూ లు కట్టడం లేదు.
ఇందిరమ్మ పాలనలో తెలంగాణ క్యాబ్ డ్రైవర్లను దోచుకుంటున్నారన్నారు
వియత్నాం గ్రీన్ మొబిలిటీ కంపెనీకి రేవంత్ రెడ్డి రెడ్ కార్పెట్ పరిచాడు.
తెలంగాణ క్యాబ్ డ్రైవర్లకు ప్రభుత్వం రేటు కార్డు ఎందుకు ఇవ్వడం లేదు...?
క్యాబ్ డ్రైవర్లు 10 వేల కోట్ల రూపాయలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం దోచుకుందనీ మండిపడ్డారు
ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.
ఇందిరమ్మ పాలనలో ఇందిరా పార్క్ వద్ద నిరసనలకు అనుమతి లేదు.
గ్రీన్ మొబిలిటీ కంపెనీ ని బ్యాన్ చేసి....తెలంగాణ క్యాబ్ డ్రైవర్లకు రేటు కార్డు అమల్లోకి తేవాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తోందనీ అన్నారు

ఆస్తి పన్ను వసూళ్లు, స్వయం సహాయక బృందాల (ూస+) ఏర్పాటు, ఆశ్రయ గృహాలు మరియు ఓటర్ల జాబితా కార్యకలాపాలను జీహెచ్ఎంసీ కమిషనర్ సమీక్షించారు

హైదరాబాద్, నవంబర్ 12, జన తెలంగాణ



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కమిషనర్, అదనపు కమిషనర్ (క్రీడలు) పి. ఉదయ్ కుమార్ ఐఏఎస్‌తో కలిసి, నగరవ్యాప్తంగా వివిధ పౌర మరియు పరిపాలనా కార్యకలాపాల పురోగతిని సమీక్షించేందుకు జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు (ఏఎంసీలు) మరియు ప్రాజెక్ట్ ఆఫీసర్లతో (పీఓలతో) సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో, ఆస్తి పన్ను వసూళ్ల ప్రయత్నాలను ముమ్మరం చేయాలని, నిర్దేశించిన రోజువారీ లక్ష్యాలను సాధించాలని, మరియు ఆస్తి పన్నుకు సంబంధించిన ఫిర్యాదులను నిర్దేశిత కాలపరిమితిలోగా పరిష్కరించేలా చూడాలని కమిషనర్ డిప్యూటీ కమిషనర్లు మరియు ఏఎంసీలను ఆదేశించారు.

స్వయం సహాయక బృందాల (ూస+) ఏర్పాటును వేగవంతం చేయాలని, మరియు రోడ్ల పక్కన నివసిస్తున్న నిరాశ్రయులు, బలహీన వర్గాల వారిని గుర్తించి, వారిని నిర్దేశిత ఆశ్రయ గృహాలకు తరలించి పునరావాసం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రాజెక్ట్ ఆఫీసర్లకు (పీఓలకు) సూచించారు. హైదరాబాద్‌ను భిక్షాటన రహిత నగరంగా మార్చడానికి సమన్వయ ప్రయత్నాల ఆవశ్యకతను కమిషనర్ నొక్కి చెప్పారు.

నగర పరిశుభ్రతను కాపాడటంలోనూ, పారిశుధ్య ప్రమాణాలను మెరుగుపరచడంలోనూ అంకితభావంతో కృషి చేసి, జీహెచ్ఎంసీకి ప్రతిష్టాత్మక స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు లభించేలా చేసిన పారిశుధ్య సిబ్బంది, డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, అదనపు కమిషనర్ (పారిశుధ్యం)లను కమిషనర్ అభినందించారు. వారి బృంద స్ఫూర్తిని, నిబద్ధతను ఆయన ప్రశంసించారు. నగర పరిశుభ్రత, పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరచడానికి ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆయన వారిని కోరారు.

నవంబర్ 9 నుంచి 4 వారాల ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని ప్రారంభించిన జీహెచ్ఎంసీ

హైదరాబాద్ నవంబర్ 12 జన తెలంగాణ

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) 09.11.2026 నుండి 05.12.2026 వరకు అన్ని 30 సర్కిళ్లలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఈ కార్యక్రమం 'ప్రగతి 50 నగరాల' ఫ్రేమ్‌వర్క్ యొక్క కీలక పనితీరు సూచికల (కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్) ఆధారంగా రూపొందించబడింది. ప్రతి వారానికి ఒక థీమ్‌ను కేటాయించి, ప్రతి పనిదినానికి ఒక నిర్దిష్ట కార్యాచరణను ప్రణాళిక చేశారు.

4వ రోజు కార్యాచరణ (12.11.2026): జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని 30 సర్కిళ్లలో చెత్త వేయడం, బహిరంగంగా కాల్చడం, డంపింగ్ చేయడం, సింగిల్-యూజ్ ప్లాస్టిక్‌లపై స్పాట్ ఫైన్లు; దుకాణాలు మరియు వ్యాపారులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించబడ్డాయి. తనిఖీ చేసిన దుకాణాలు / వీధి వ్యాపారుల సంఖ్య: 421; విధించిన స్పాట్ ఫైన్లు: 120; వసూలు చేసిన జరిమానా మొత్తం: రూ. 1,29,600; స్వాధీనం చేసుకున్న సింగిల్-యూజ్ ప్లాస్టిక్‌లు (కిలోలు): 25.65. ప్రధాన ప్రజా సంబంధాల అధికారి, జీహెచ్ఎంసీ

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం నవంబర్ 13, 2026

కాంగ్రెస్ నిర్వహిస్తున్నది 'భారత్ సమ్మిట్' కాదు.. అది 'యాంటీ-భారత్ సమ్మిట్': బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు

హైదరాబాద్ నవంబర్ 12 జన తెలంగాణ

నాగోల్‌లోని శుభం కన్వెన్షన్‌లో గురువారం జరిగిన భారతీయ జనతా యువమోర్చా (దీజీవీ) రాష్ట్ర కార్యవర్గ సమావేశం (యువ సంవాద్)లో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రాంచందర్ రావు గారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తీరుపై, ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతున్న 'భారత్ సమ్మిట్'పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నామని చెబుతున్న 'భారత్ సమ్మిట్' ద్వారా రాష్ట్రానికి ఒక్క పెట్టుబడిదారుడు కూడా రావడం లేదని, పరిశ్రమల స్థాపన జరగడం లేదని రాంచందర్ రావు విమర్శించారు. కేవలం ప్రపంచంలో అరాచకాన్ని సృష్టించే ఉద్దేశంతో పనిచేస్తున్న 'ప్రోగ్రెసివ్ అలయన్స్', 'ప్రోగ్రెసివ్ ఇంటర్నేషనల్' వంటి సంస్థల ప్రతినిధులు మాత్రమే ఈ సదస్సుకు హాజరవుతున్నారని ఆయన ఆరోపించారు. బంగ్లాదేశ్, నేపాల్, ఫ్రాన్స్ వంటి దేశాల్లో జరిగిన అస్థిరత, ఆందోళనల వెనుక ఇలాంటి సంస్థల హస్తం ఉందని, సల్మాన్ ఖుర్షీద్, శ్యామ్ పిట్రోడా ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సదస్సు రాహుల్ గాంధీ అభిప్రాయాలను వినడానికి మాత్రమేనని పేర్కొన్నారు. ఏ విషయంలోనూ స్పష్టమైన వైఖరి, దృక్పథం, విజన్ లేని రాహుల్ గాంధీ కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం 'భారత్ సమ్మిట్' కాదని, అది ముమ్మాటికీ 'యాంటీ-భారత్ సమ్మిట్' అని ఆయన అభివర్ణించారు.

భారతదేశానికి, ప్రధాని మోదీ గారికి వ్యతిరేకంగా వ్యాసాలు రాసిన నార్వేకు చెందిన జర్నలిస్టు హెల్లె లింగ్ (ఎవశ్రీశ్రీవ ూఎఅస్త్ర) ను కాంగ్రెస్ పార్టీ ఈ సదస్సుకు ఆహ్వానించడంపై రాంచందర్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దేశ వ్యతిరేక వైఖరి ఉన్న వ్యక్తులకు కేంద్ర హోంశాఖ వీసా రద్దు చేయడం సరైన నిర్ణయమని సమర్థిస్తూ, అటువంటి వారికి భారతదేశంలో స్వాగతం లేదని స్పష్టం చేశారు. అలాగే, తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారంటీలు, ఉద్యోగాల పేరిట హామీలిచ్చి, అమలు చేయకుండా మోసం చేసిన రాహుల్ గాంధీకి హైదరాబాద్‌లో అడుగుపెట్టే నైతిక హక్కు లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, ఈ సదస్సును నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నల్లజెండాలతో నిరసనలు తెలపాలని, దిష్టిబొమ్మలను దహనం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

యువత, జెన్ జీ (+వఅ ్ఘ) ఆలోచనా విధానంపై మాట్లాడుతూ.. 1997 నుంచి 2012 మధ్య జన్మించిన జెన్ జీ యువత 2024 ఎన్నికల్లో ఓటు హక్కు పొంది బిజెపికి అండగా నిలిచారని రాంచందర్ రావు గుర్తుచేశారు. 2024లో జరిగిన 1,100 అసెంబ్లీ స్థానాల ఎన్నికల్లో బిజెపి 850 స్థానాలను గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 150 స్థానాలకే పరిమితమైందని, యువత ఎవరివైపు ఉందో దీన్నిబట్టే అర్థమవుతోందని అన్నారు. ప్రస్తుతం రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేస్తున్న వారు నిజమైన జెన్ జీ కాదని, వారు ఇతర శక్తుల ప్రోద్బలంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

ఒక దేశం కేవలం సోషలిజం, కమ్యూనిజం లేదా క్యాపిటలిజం వల్ల అభివృద్ధి చెందదని, కేవలం 'జాతీయవాదం' మాత్రమే దేశాన్ని ముందుకు నడిపించగలదని ఆయన ఉద్ఘాటించారు. చిన్న దేశమైన ఉక్రెయిన్ శత్రువులను ఎదుర్కోవడం వెనుక, అణుబాంబు దాడుల తర్వాత జపాన్ అగ్రగామిగా ఎదగడం వెనుక బలమైన జాతీయవాద స్ఫూర్తి ఉందని, మన యువతలో కూడా అదే జాతీయవాద భావనను పెంపొందించాలని పిలుపునిచ్చారు.

గత పదేళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశం సాధించిన ప్రగతిని వివరిస్తూ, 2014కు ముందు 6 శాతంగా ఉన్న నిరుద్యోగిత రేటు నేడు 3 శాతానికి తగ్గిందని (ప్రపంచ సగటు 4.8 శాతం కంటే తక్కువ) రాంచందర్ రావు తెలిపారు. నేడు భారతదేశం ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని పేర్కొన్నారు. క్రీడల రంగంలోనూ ఖేలో ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, పతకాలు సాధించే స్థాయికి దేశాన్ని తీసుకెళు ్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, పాలసీ రీసెర్చ్ అంశాలను యువమోర్చా కార్యకర్తలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కాట సుధా శ్రీనివాస్ గౌడ్



పటాన్చెరు నవంబర్ 12 జన తెలంగాణ

సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కాట సుధా శ్రీనివాస్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా, తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా పార్టీ అధిష్ఠానం తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల కాట సుధా శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. మహిళా సమస్యల పరిష్కారానికి, మహిళల హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తూ, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని పేర్కొన్నారు. జాతీయ, రాష్ట్ర నాయకత్వం తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు.

ఖైతలాపూర్ చెరువును కాపాడిన హైడ్రా

9.06 ఎకరాల ఎఫ్‌టీఎల్ పరిధిని కాపాడుతూ హైడ్రా ఫెన్సింగ్

హైదరాబాద్, నవంబర్ 12: జన తెలంగాణ

మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లి మండలం ఖైతలాపూర్ గ్రామంలోని ఖైతలాపూర్ చెరువును హైడ్రా గురువారం కాపాడింది. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోని 9.06 ఎకరాల భూమి కబ్జాలకు గురి కాకుండా చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేసింది. ఫెన్సింగ్ వేయడంలో భాగంగా.. పొదలలో కనిపించ కుండా ఉన్న సమాధి రాయి జేసీబీకి తగిలి తొలగడంతో స్వల్ప ఉద్రిక్తత ఏర్పడింది. ముళ్ల పొదలను జేసీబీతో తొలగించే క్రమంలో సమాధిగా గుర్తించేందుకు ఉద్దేశించి పాతిన రాయి తొలగడంతో ఈ ఇబ్బంది ఏర్పడింది. ఆ రాయి ఉన్న శ్మశాన స్థలాన్ని మినహాయించి ఎఫ్‌టీఎల్ పరిధిని కాపాడుతూఫెన్సింగ్ వేసినట్టు అక్కడ పనులను పర్యవేక్షించిన హైడ్రా అధికారి వెల్లడించారు. ఇదే సమయంలో పోలీసులు కూడా వచ్చి అక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. చెరువు ఎఫ్‌టీఎల్‌కు చెందిన భూమిగా పేర్కొంటూ ఫెన్సింగ్ వేయడంతో పాటు.. హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది.

ప్రజాబాట కార్యక్రమంలో వినియోగదారులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న ఎ+స్గాణజూ అధికారులు

సరూర్‌నగర్

హైదరాబాద్, నవంబర్ 12: జన తెలంగాణ

వినియోగదారుల సమస్యలను నేరుగా తెలుసుకొని, విద్యుత్ సేవలను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో ఎ+స్గాణజూ సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలో ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎ+స్గాణజూ డైరెక్టర్ (కమర్షియల్) చిలుకమారి చక్రపాణి, సరూర్‌నగర్ ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈ ఎన్. లక్ష్మీనారాయణ, డీఈ ఎం.డి. ఫర్హత్ అలీ, ఏడీఈ ఎం. విజయ్ భాస్కర్, రామకృష్ణాపురం సెక్షన్ ఏఈ జి. రవిచంద్ర, ఇతర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కార్యక్రమంలో భాగంగా రామకృష్ణాపురం సెక్షన్ పరిధిలోని కమర్షియల్ టాక్స్ ఆఫీసర్స్ కాలనీ, విజయపురి కాలనీ, లక్ష్మీనగర్ కాలనీల్లో అధికారులు పర్యటించి వినియోగదారులతో నేరుగా మాట్లాడారు. విద్యుత్ సరఫరా, నెట్‌వర్క్ పరిస్థితి, సిబ్బంది అందిస్తున్న సేవలు, సమస్యలు, లోపాలు, మెరుగుపరచాల్సిన అంశాలపై వినియోగదారుల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు.

ఈ సందర్భంగా డైరెక్టర్ (కమర్షియల్) చక్రపాణి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, xూూ, ఎ+స్గాణజూ సీఎండీ జితేష్ వి. పాటిల్, xూూ సూచనల మేరకు వినియోగదారులందరికీ అందుబాటు ధరల్లో నాణ్యమైన, నమ్మకమైన, సురక్షిత విద్యుత్ సరఫరా అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందుకోసం ప్రస్తుత విద్యుత్ నెట్‌వర్క్‌ను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు మౌలిక సదుపాయాలను విస్తరిస్తూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నట్లు వివరించారు.

యూనిఫాం సర్వీస్ లైన్ ఛార్జీలతో పారదర్శకత:

కొత్త విద్యుత్ కనెక్షన్లు, అదనపు లోడ్ మంజూరులో పారదర్శకత తీసుకురావడానికి తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (ఎ+జుూ=జ) ప్రవేశపెట్టిన యూనిఫాం సర్వీస్ లైన్ ఛార్జీల (ఖూూజ) విధానం గురించి వినియోగదారులకు వివరించారు. నిర్ణీత లోడ్, దూరాన్ని బట్టి ముందుగానే నిర్దేశించిన ఛార్జీలు వర్తిస్తాయని, ఆన్‌లైన్‌లో దరఖాస్తు



చేసుకోవచ్చని తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమయంలో చెల్లించిన నిర్దేశిత ఛార్జీలకు అదనంగా ఎలాంటి మొత్తాన్ని చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మధ్యవర్తుల ప్రమేయం, అనధికారిక వసూళ్లు, జాప్యాన్ని నివారించడమే ఈ విధానం ఉద్దేశమని తెలిపారు.

వినియోగదారుల ఫిర్యాదులకు సకాలంలో పరిష్కారం:

విద్యుత్ సరఫరా అంతరాయాలు, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్, డీటీఆర్ వైఫల్యాలు, మీటర్ సమస్యలు, బిల్లింగ్ లోపాలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సర్వీసెస్ ఆఫ్ పెర్ఫార్మెన్స్ (ాశ్రీ), సర్వీస్ లెవల్ అగ్రిమెంట్స్ (ూూూ), సిటిజన్ చార్టర్ ప్రకారం వినియోగదారులకు అందించాల్సిన సేవల్లో జాప్యం జరగకుండా చూడాలని పేర్కొన్నారు. నిర్దేశిత గడువులో సమస్యలు పరిష్కారం కాకపోతే నిబంధనల ప్రకారం పరిహారం పొందే అవకాశం ఉందని వివరించారు.

కొత్త కనెక్షన్లు, అదనపు లోడ్ల మంజూరులో జాప్యం వద్దు:

కొత్త విద్యుత్ కనెక్షన్లు, అదనపు లోడ్లకు సంబంధించిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. వినియోగదారులకు అనవసరమైన ఇబ్బందులు కలగకుండా సరళమైన విధానంలో సేవలు అందించాలని తెలిపారు.

విద్యుత్ పొదుపు, పునరుత్పాదక ఇంధనంపై అవగాహన:

విద్యుత్ వినియోగదారులు బీఈఈ 5 స్టార్ రేటింగ్ కలిగిన విద్యుత్ పరికరాలు, ఎల్ఈడీ బల్బులు, విద్యుత్ పొదుపు పద్ధతులను పాటించాలని సూచించారు. భవనాలపై రూఫ్‌టాప్ సోలార్, అవసరమైన చోట మినీ విండ్ వ్యవస్థలను హైబ్రిడ్ ఇన్వర్టర్లతో ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులను తగ్గించుకోవచ్చని వివరించారు. పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యుత్ భద్రతకు ప్రాధాన్యత:

వినియోగదారులు తమ ఇళ్లలో ఎంసీబీ, ఆర్‌సీసీబీ వంటి రక్షణ పరికరాలను ఏర్పాటు చేసుకోవాలని, ఐఎస్ఐ గుర్తింపు కలిగిన విద్యుత్ పరికరాలు, నాణ్యమైన వైరింగ్, సరైన ఎర్తింగ్ వ్యవస్థలను వినియోగించాలని సూచించారు. విద్యుత్ భద్రత విషయంలో నిర్లక్ష్యం చేయరాదని తెలిపారు.

ఆన్‌లైన్ సేవల వినియోగానికి ప్రోత్సాహం:

కొత్త కనెక్షన్లు, అదనపు లోడ్లు, పేరు మార్పు, విద్యుత్ బిల్లుల చెల్లింపులు, ఫిర్యాదుల స్థితి తెలుసుకోవడం వంటి సేవలను ఎ+స్గాణజూ వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా పొందవచ్చని వివరించారు. అన్ని సేవలను డిజిటల్ విధానంలో అందుబాటులోకి తీసుకురావడంపై సంస్థ దృష్టి సారించిందన్నారు.

ఈ సందర్భంగా వినియోగదారులు విద్యుత్ శాఖ సిబ్బంది అందిస్తున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూనే, మరింత మెరుగైన సేవల కోసం పలు సూచనలు చేశారు.

వేసవి కార్యాచరణ ప్రణాళికపై ప్రత్యేక దృష్టి:

వచ్చే వేసవిలో పెరిగే విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని సమ్మర్ యాక్షన్ ప్లాన్ కింద ప్రతిపాదించిన నెట్‌వర్క్ అభివృద్ధి, మరమ్మతు పనులను సకాలంలో పూర్తి చేయాలని సరూర్‌నగర్ సర్కిల్ అధికారులకు సూచించారు. ముఖ్యంగా సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలను మరింత తగ్గించి, నెట్‌వర్క్ లోపాలను గుర్తించి వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు.

ప్రజాబాట, బస్తీబాట, వాక్ అలాంగ్ ది లైన్ కార్యక్రమాల ద్వారా కాలనీ సంఘాలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, వాణిజ్య సంఘాలతో నిరంతరం సమావేశాలు నిర్వహిస్తూ విద్యుత్ శాఖ కార్యక్రమాలు, వినియోగదారుల హక్కులు, సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

వార్తను సంక్షిప్తంగా, ప్రభావవంతంగా చేయండిప్రధాన అంశాలను వార్తా క్రమంలో అమర్చండి

గిగ్ వర్కర్లతో కలిసి భోజనం చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి

కొండాపూర్ ఖ్లూలో గిగ్ కార్మికులతో భేటీ.. వారి సమస్యలపై ఆరాలి

కార్మికుల పని పరిస్థితులు, ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్న మంత్రివి

హైదరాబాద్, నవంబర్ 12: జన తెలంగాణ

గిగ్ వర్కర్లతో శక్తి, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి సమావేశమయ్యారు. కొండాపూర్‌లోని ఖ్లూలో గిగ్ వర్కర్లతో కలిసి భోజనం చేసిన మంత్రి.. వారి పని పరిస్థితులు, ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కార్మికుల అభిప్రాయాలను నేరుగా వింటూ, వారి సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై వారితో చర్చించారు



ఈ సందర్భంగా గిగ్వర్కర్లు తమ విధుల్లో ఎదురవుతున్న సమస్యలు, పని ఒత్తిడి, సంక్షేమానికి సంబంధించిన అంశాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వారి అభిప్రాయాలను, సూచనలను మంత్రి ఆసక్తిగా విన్నారు.

గిగ్ వర్కర్ల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, వారి సమస్యలను అర్థం చేసుకుని తగిన చర్యలు తీసుకునే దిశగా కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. కార్మికుల జీవితాల్లో మెరుగైన మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్ ఫారం వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్ సలావుద్దీన్, ఆక్టివ్ మెంబెర్ సైడ్ అబ్దుల్ రవూఫ్, సతీష్ కుమార్ , కె కె సి కౌశల్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ ప్రారంభం

ఏకకాలంలో 4.5 లక్షల మందికి కొత్తగా పింఛన్లు మంజూరు

నవంబర్ 19న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నూతన లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము చెల్లింపు

హైదరాబాద్ నవంబర్ 12 జన తెలంగాణ

రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం గురువారం నాడు ఘనంగా ప్రారంభమైంది. ఆయా నియోజకవర్గాల్లో పండుగ వాతావరణంలో జరుగుతున్న ఈ కార్యక్రమాలకు



ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరై లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తున్నారు. కొత్తగా పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు, వారి కుటుంబాల్లో ఆనందం వ్యక్తమవుతోంది.పంపిణీ కార్యక్రమాలు సజావుగా జరిగేలా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, సెర్ప్ పకడ్బందీ ఏర్పాట్లు చేశాయి. రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో మరో 4.5 లక్షల మందికి కొత్తగా చేయూత పింఛన్లు మంజూరు చేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే 1,23,625 మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేయగా, తాజాగా మరో 4.5 లక్షల మందికి మంజూరు చేసింది. దీంతో ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కొత్తగా పింఛన్లు పొందుతున్న వారి సంఖ్య మొత్తం 5,73,625కు చేరింది. ఈ నెల 18 వరకు అన్ని నియోజకవర్గాల్లో మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19న నూతన లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును చెల్లించనున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కొత్త పింఛన్ల మంజూరు ప్రక్రియను చేపట్టింది.

గిగ్ వర్కర్లతో కలిసి భోజనం చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి



జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్

హైదరాబాదు నవంబర్ 12 జనతెలంగాణ

హైదరాబాద్ కొండాపూర్‌లోని రాజరాజేశ్వరి నగర్‌లో గిగ్ వర్కర్ల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన ఖ్లూ హౌస్ ను మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ సందర్శించారు..

ఆదిత్య, నిరంజన్ ఆధ్వర్యంలో ప్రారంభించిన

ఈ కేంద్రం హైదరాబాద్‌లోనే తొలి బ్రాంచ్‌గా నిలిచింది. స్విగ్గీ, జొమాటో, ఫస్ట్ క్లబ్, జుపిటో, బ్లాంకెట్ తదితర సంస్థల్లో పనిచేస్తున్న డెలివరీ భాగస్వాముల కోసం ప్రత్యేకంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి గారు, ఎమ్మెల్యే నవీన్ యాదవ్ గారు ఖ్లూ నిర్వాహకులతో కలిసి గిగ్ వర్కర్లతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారితో కలిసి భోజనం చేశారు..

డెలివరీ సిబ్బంది విశ్రాంతి తీసుకోవడానికి, వారి రోజువారీ అవసరాలను తీర్చుకోవడానికి ఈ కేంద్రంలో ప్రత్యేక సదుపాయాలు కల్పించారు. మొబైల్ ఛార్జింగ్ పాయింట్లు, మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు, వినోదం కోసం ఆటలు, అత్యవసర వైద్య సేవలు, నగదు బదిలీ సదుపాయాలతో పాటు వారానికి కేవలం రూ.99 చెల్లించి అపరిమిత భోజనం పొందే సదుపాయాన్ని కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు..

నిరంతరం ప్రజలకు సేవలందించే గిగ్ వర్కర్ల సంక్షేమం, సౌకర్యాల కోసం ఇలాంటి కేంద్రాల ఏర్పాటు అభినందనీయమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు..

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం నవంబర్ 13, 2026

రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకంతో మరోసారి సత్ఫలితాలు

సివిల్స్ తుది ఇంటర్వ్యూకు 31 మంది ఎంపిక
ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థులకు మరోసారి ఒక్కొక్కరికి రూ.లక్ష ఆర్థిక ప్రోత్సాహకం
అభ్యర్థులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభినందనలు

హైదరాబాద్ నవంబర్ 12, జన తెలంగాణ

తెలంగాణ ప్రాంతం నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు సివిల్ సర్వీసెస్‌లో విజయం సాధించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థ సహకారంతో ప్రారంభించిన 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం మరోసారి మంచి ఫలితాలను సాధించింది. ఇటీవల విడుదలైన సివిల్స్ మెయిన్స్ పరీక్షలో ఉత్తీర్ణులై 31 మంది అభ్యర్థులు తుది ఇంటర్వ్యూకు ఎంపికయ్యారు.

మెయిన్స్ కు ఎంపికైన 158 మందికి రూ. లక్ష చొప్పున ప్రోత్సాహకం

సింగరేణి సంస్థ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణులైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు ఆర్థిక ప్రోత్సాహకం అందించేందుకు రెండు నెలల క్రితం దరఖాస్తులను ఆహ్వానించింది. వచ్చిన దరఖాస్తుల్లో 158 మంది అర్హులైన అభ్యర్థులను గుర్తించి, ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున మొత్తం రూ. 1.58 కోట్ల ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందించింది. ఈసారి ప్రోత్సాహక మొత్తాలను నేరుగా అభ్యర్థుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధానాన్ని అమలు చేశారు. ఈ ఆర్థిక సహకారంతో అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలకు మరింత ఉత్సాహంతో సిద్ధమయ్యారు. వారిలో 31 మంది తుది ఇంటర్వ్యూకు ఎంపిక కావడం విశేషం.

ఇంటర్వ్యూకు ఎంపికైన వారికి మరో రూ.లక్ష ఆర్థిక ప్రోత్సాహకం

తుది ఇంటర్వ్యూకు ఎంపికైన 31 మంది అభ్యర్థులకు కూడా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ త్వరలో ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున అదనపు ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందించనుంది.

అభ్యర్థులకు ఉప ముఖ్యమంత్రి అభినందనలు

సివిల్స్ మెయిన్స్ లో ఉత్తీర్ణులై తుది ఇంటర్వ్యూకు ఎంపికైన తెలంగాణ బిడ్డలందరికీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు. ఇంటర్వ్యూ దశకు చేరుకున్న అభ్యర్థులందరూ తుది పరీక్షలోనూ విజయం సాధించి తెలంగాణకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఇప్పటికే 27 మందికి సివిల్స్ లో విజయం

రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకానికి సింగరేణి సంస్థ గత రెండేళ్లుగా తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (జూ=) నిధుల నుంచి ఆర్థిక సహకారం అందిస్తోంది. ఈ పథకం ద్వారా మొదటి ఏడాది ఏడుగురు, రెండో ఏడాది 20 మంది చొప్పున మొత్తం 27 మంది అభ్యర్థులు సివిల్ సర్వీసెస్‌లో విజయం సాధించడం విశేషం.

ఈ ఏడాది కూడా అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు తుది ఇంటర్వ్యూలో విజయం సాధించి సివిల్ సర్వీసెస్‌కు ఎంపిక కావాలని, ఈ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మాక్ ఇంటర్వ్యూలు నిర్వహించబోతున్నారని, ఈ మాక్ ఇంటర్వ్యూల నిర్వహణకు కూడా సింగరేణి సంస్థ తన సహకారాన్ని అందిస్తుందని సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి తెలిపారు.

వరంగల్ నుంచి అత్యధికంగా ఆరుగురు

ఈ ఏడాది తుది ఇంటర్వ్యూకు ఎంపికైన 31 మందిలో అత్యధికంగా వరంగల్ జిల్లా నుంచి ఆరుగురు ఉన్నారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా నుంచి నలుగురు, హైదరాబాద్, జగిత్యాల జిల్లాల నుంచి ముగ్గురేసి, నల్గొండ, రంగారెడ్డి, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల నుంచి ఇద్దరేసి చొప్పున ఎంపికయ్యారు. అదిలాబాద్, నారాయణపేట, సిద్దిపేట, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, మంచిర్యాల జిల్లాల నుంచి ఒక్కొక్కరు చొప్పున తుది ఇంటర్వ్యూకు అర్హత సాధించారు. వీరిలో 18 మంది ఓబీసీ వర్గాలకు చెందిన వారున్నారు. ఎస్టీ అభ్యర్థులు ఇద్దరు, ఎస్సీ అభ్యర్థులు ముగ్గురు, 8 మంది జనరల్ అభ్యర్థులు ఉన్నారు.

-చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్

ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ నీటి సరఫరా వ్యవస్థలను పరిశీలించిన జలమండలి జేఎండీ మయాంక్ మిట్టల్

రాబోయే వేసవిలో తాగునీటి అవసరాలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై సమీక్ష



హైదరాబాద్ నవంబర్ 12 జన తెలంగాణ

హైదరాబాద్ మహానగరంలో రాబోయే వేసవిలో ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి లభ్యతపై సవాళ్లు ఎదురయ్యే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని జలమండలి ముందస్తు చర్యలను ముమ్మరం చేస్తోంది. ఇందులో భాగంగా జలమండలి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ గురువారం ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాలకు సంబంధించిన నీటి సరఫరా వ్యవస్థలను పరిశీలించారు.

ఈ సందర్భంగా గండిపేట, హిమాయత్‌సాగర్‌లోని ప్రెజర్ ఫిల్టర్లు, గండిపేటలో ప్రతిపాదించిన అదనపు 10 ఎంఎల్‌డీ సామర్థ్యం గల ప్రెజర్ ఫిల్టర్ల ఏర్పాటు స్థలం, బుద్వేల్‌లోని 3 ఎంఎల్‌డీ ప్రెజర్ ఫిల్టర్లు, పునరుద్ధరించాల్సిన పాత బుద్వేల్ ఫిల్టర్లు, మీర్‌ఆలంలోని నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు.

జలాశయాల్లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, నీటి నాణ్యత, ఇన్‌టేక్ వ్యవస్థలు, శుద్ధి కేంద్రాల పనితీరు, ప్రెజర్ ఫిల్టర్ల సామర్థ్యాన్ని సమీక్షించారు. రాబోయే వేసవిలో ఈ జలవనరుల నుంచి అదనపు తాగునీటిని సేకరించి, శుద్ధి చేసి నగరానికి సరఫరా చేసేందుకు చేపట్టాల్సిన అత్యవసర ప్రత్యామ్నాయ పనులపై అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా జేఎండీ మయాంక్ మిట్టల్ మాట్లాడుతూ.. అన్ని నీటి శుద్ధి కేంద్రాలు, ప్రెజర్ ఫిల్టర్లను పూర్తిస్థాయి సామర్థ్యంతో పనిచేసేలా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వేసవిలో నీటి రంగులో తలెత్తే మార్పుల వల్ల శుద్ధి ప్రక్రియకు ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా సాంకేతిక పరిష్కారాలను గుర్తించాలని సూచించారు.

అదనపు నీటి సేకరణ, శుద్ధి సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రతిపాదించిన అత్యవసర పనులను వెంటనే ప్రారంభించి, నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ట్రాన్స్‌మిషన్, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ విభాగాలు సమన్వయంతో పనిచేసి నగర ప్రజలకు తాగునీటి సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

రాబోయే వేసవిలో తాగునీటి డిమాండ్ పెరిగే అవకాశమున్న నేపథ్యంలో అందుబాటులో ఉన్న జలవనరులను సమర్థంగా వినియోగించుకోవడంతో పాటు అదనపు నీటి సరఫరాకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జలమండలి టెక్నికల్ డైరెక్టర్ ప్రభుతో పాటు ట్రాన్స్‌మిషన్, క్యూఏటీ, ఓఅండ్ ఏం విభాగాల అధికారులు ఉన్నారు.

కేటీఆర్ తమ ఉనికి కోసం రోడ్లపై పడి రైతులపై కపట ప్రేమ చూపిస్తున్నాడు

బీర్ల అయిలయ్య, ప్రభుత్వ విప్

హైదరాబాద్ నవంబర్ 12 జన తెలంగాణ

ప్రజలను మరోసారి మోసం చేయడానికి డ్రామా రావు, అబద్దాల రావు మొసలి కన్నీరు కారుస్తున్నారు. అని

కల్వకుంట్ల కుటుంబ మోసాలను గ్రహించిన ప్రజలు ఓడించి ఫామ్‌హౌస్‌కు పంపించారు..

కేటీఆర్ తమ ఉనికి కోసం రోడ్లపై పడి రైతులపై కపట ప్రేమ చూపిస్తున్నాడు. అని ఆరోపించారు

కేటీఆర్ పెట్టింది రైతు గర్జన కాదు.. అధికార దాహంతో ఏర్పాటు చేసిన సభ అది.

పార్టీలో ఆధిపత్యం కోసం హరీష్ రావు, కేటీఆర్ ఈ డ్రామాలు ఆడుతున్నారు..

పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని దోచుకుని అప్పులపాలు చేశారు అని మండిపడ్డారు

తుమ్మిడిహట్టి దగ్గర బ్యారేజీ నిర్మించాలన్న సోయి అప్పుడెందుకు లేకపోయింది..

మహా ఒప్పందం పేరుతో బేగంపేట ఎయిర్‌పోర్టులో గుర్రాలు, ఒంటెలతో ఊరేగిన కేసీఆర్ ఆ తర్వాత తుమ్మిడిహట్టిని మరిచిపోయాడనీ

కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మించారు..

పారే నీళ్లను ఎత్తిపోయేది ఉంటే లక్ష కోట్లు పెట్టి బ్యారేజీలు ఎందుకు కట్టారు కేటీఆర్. అని ఆరోపించారు

బ్యారేజీల్లో నీళ్లు నిలిపితే కొట్టుకుపోయే ప్రమాదం ఉందని ఎన్డీఎస్ఏ తేల్చి చెప్పింది. గుర్తు చేశారు

కాళేశ్వరం దిగువ దేవాదుల, సీతారామ సాగర్ వద్ద నీళ్లను ఎత్తిపోస్తున్నాం.. ఆంధ్రాకు పోనివ్వడం లేదు.

తెలంగాణ సెంటిమెంట్‌తో మరోసారి అధికారంలోకి రావాలని కేసీఆర్ ప్రయత్నం చేస్తున్నాడు. అని



రోజా ఇంటికి పోయి రొయ్యల పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తానన్నది కేసీఆర్.

చుక్కనీరు కూడా ఆంధ్రాకు పోనివ్వడం లేదు.. ప్రతి చుక్కను ఒడిసిపడుతున్నాం అని అన్నారు

నీళ్లపై తప్పుడు ప్రచారం చేసి తెలంగాణ రైతులను రెచ్చగొట్టాలని కేటీఆర్ ప్రయత్నం చేస్తున్నాడు

కేటీఆర్ తస్మాత్ జాగ్రత్త.. మతి లేకుండా మాట్లాడుతున్నావు.

రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేస్తే మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు

ఎల్ నినోపై కూడా బీఆర్ఎస్ పార్టీ నీచపు రాజకీయాలు చేస్తోంది.

రైతులను రెచ్చగొట్టి మోసం చేయాలని బీఆర్ఎస్ నాయకులు చూస్తున్నారు..

ఆరుతడి పంటలు వేసుకోవాలని రైతులకు మా ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తోందిఅని

కేసీఆర్ ఫామ్‌హౌస్ నుంచి బయటకు రాడు.. నోరు మెదపడం లేదు.

వరి ధాన్యం క్వింటాల్‌కు 4,000 రూపాయల ధర పలుకుతోంది. రైతులు సంతోషంగా ఉన్నారు..

అన్ని చోట్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం. అని గుర్తు చేశారు

రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారు.

మా ప్రజా ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తోందన్నారు

ఇప్పటివరకు రైతుల కోసం లక్షా డెబ్భై వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశాం

20 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశాం..రైతు భరోసా కింద 36 వేల కోట్ల రూపాయలను రైతులకు ఇచ్చాం.

వడ్లకు క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ ఇస్తున్నాం. అని

కాళేశ్వరం నుంచి చుక్కనీరు ఎత్తిపోయకున్నా రికార్డు స్థాయిలో పంటలు పండించాం.

రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటున్నాం.. రైతు భరోసా ఇస్తున్నాం, విత్తనాలు అందిస్తున్నాం. అని వివరించారు

కరువును మేము తీసుకొచ్చామన్నట్లుగా కేటీఆర్ మాట్లాడటం దారుణం

ఇప్పటికే నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం... రెండో విడత కూడా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తున్నాం.

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి పండుగ నిర్వహించాం. అని పేర్కొన్నారు

నాలుగున్నర లక్షల కొత్త పింఛన్లు ఇస్తున్నాం.. అని

ఆ నాడు కరోనాను కేసీఆర్ తెచ్చాడని మేం అన్నామా..?

కేటీఆర్‌కు అధికారం పోయాక మతి భ్రమించిందనీ అన్నారు

హరీష్ రావు, కేటీఆర్ చెరోచోట మీటింగ్‌లు పెట్టి ఉనికి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు..

పదేళ్లు అధికారంలో ఉండి అనేక హామీలు అమలు చేయకుండా పోయారు. అని తెలిపారు

దివంగత ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కుమారుడికి ఉద్యోగ నియామక పత్రం అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

శంకర్ గౌడ్ కుటుంబానికి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం
మాట నిలబెట్టుకున్నాం... బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చాం
మంత్రి పొన్నం

హైదరాబాద్ నవంబర్ 12 జన తెలంగాణ

సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో దివంగత నర్సంపేట ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కుమారుడు హేమంత్ గౌడ్‌కు ఆర్టీసీలో 'రికార్డ్ ట్రెజర్'గా ఉద్యోగ నియామక పత్రాన్ని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి లు అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సూచనల మేరకు దివంగత శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం మరియు ఆర్టీసీ తరఫున పరిహారం అందించామని తెలిపారు. యావత్ తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దాదాపు కోటి రూపాయలు విరాళంగా అందించి శంకర్ గౌడ్ కుటుంబానికి బాసటగా నిలవడం అభినందనీయమన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు శంకర్ గౌడ్ కుమారుడు హేమంత్‌కు ఆర్టీసీలో 'రికార్డ్ ట్రెజర్'గా ఉద్యోగ నియామక పత్రాన్ని
అందజేశామని మంత్రి పొన్నం చెప్పారు. ప్రయాణికులకు



మెరుగైన సౌకర్యాలు కల్పించడం ఆర్టీసీ బాధ్యత అని, అదే సమయంలో సంస్థ ఉద్యోగులను కాపాడుకోవడం ప్రజల బాధ్యత అని మంత్రి గుర్తుచేశారు. ఆర్టీసీ సిబ్బంది ఎక్కడైనా దురుసుగా ప్రవర్తిస్తే లేదా పొరపాట్లు జరిగితే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలే తప్ప, సిబ్బందిపై భౌతిక దాడులకు పాల్పడవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ ఉద్యోగులపై దాడులు చేస్తే ప్రభుత్వం తీవ్రంగా స్పందిస్తుందని, చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రయాణికులు బస్సుల్లో మర్చిపోయిన లక్షల రూపాయల విలువైన వస్తువులను నిజాయితీగా తిరిగి అప్పగిస్తున్న ఎందరో ఆర్టీసీ ఉద్యోగులు సంస్థకు గర్వకారణమని కొనియాడారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం నేపథ్యంలో రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులను ఏర్పాటు చేస్తున్నామని, అవసరాలకు తగ్గట్టుగా కొత్త బస్సుల కొనుగోలుతో పాటు బస్డాండ్ల ఆధునీకరణకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఏ గ్రామానికైనా బస్సు సౌకర్యం అవసరమైతే స్థానిక అధికారులను సంప్రదించాలని, రూట్ వెరిఫికేషన్ మరియు సాధ్యాసాధ్యాల పరిశీలన అనంతరం ఆయా గ్రామాలకు తప్పకుండా బస్సు సౌకర్యం కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ సిబ్బందికి యాజమాన్యం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఆర్థిక సాయంతో శంకర్ గౌడ్ కుటుంబానికి అండగా నిలిచిన ఆర్టీసీ సిబ్బంది ఐక్యత అభినందనీయమన్నారు.

బస్సుల్లో ప్రయాణికులు మర్చిపోయిన విలువైన వస్తువులను నిజాయితీగా తిరిగి అప్పగిస్తూ ఆర్టీసీ ఉద్యోగులు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో టీజీఎస్ ఆర్టీసీ ఈడీ సాలోమన్, ఎఫ్ఏ విజయపుష్ప, సీపీఎం ఉషాదేవి, కార్మిక సంఘం నేతలు ఈదురు వెంకన్న, బాబురావు, ఇతర ముఖ్య నేతలు మరియు ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్) 2.0 కింద జవీజ అధికారులకు ఒకరోజు సామర్థ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమం

హైదరాబాద్, నవంబర్ 12, జన తెలంగాణ

స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్) 2.0లో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ) పరిధిలోని పరిపాలనా మరియు మున్సిపల్ అధికారుల కోసం ఒకరోజు సామర్థ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని నవంబర్ 12, 2026న హైదరాబాద్‌లోని బంజారాహిల్స్, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ూూజ×)లో నిర్వహించింది.స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్) 2.0 కింద చేపడుతున్న వివిధ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి



మున్సిపల్ అధికారుల సంస్థాగత సామర్థ్యం, పరిపాలనా సామర్థ్యం మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.ఈ శిక్షణ కార్యక్రమాన్ని డాక్టర్ ఎన్. రమేష్ కుమార్, ×ూూ (రిటైర్డ్), డైరెక్టర్ జనరల్, ూూజ×; సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గౌరవ కమిషనర్ శ్రీమతి డాక్టర్ జి. సృజన, ×ూూ; మరియు డాక్టర్ ఎన్. జనార్ధన్ రెడ్డి, ×ూూ (రిటైర్డ్), డీన్ ఆఫ్ రీసెర్చ్ స్టడీస్ మరియు సెంటర్ డైరెక్టర్, ూూజ× సమక్షంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జవీజకి చెందిన జోనల్ కమిషనర్లు, అదనపు కమిషనర్లు, ఇంజినీరింగ్ విభాగ అధికారులు, టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులు, డిప్యూటీ కమిషనర్లు ఇతర ఉన్నతాధికారులు పారిశుధ్యం ఘన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి మున్సిపల్ అధికారుల వృత్తిపరమైన పరిజ్ఞానం, సాంకేతిక నైపుణ్యాలు మరియు పరిపాలనా సామర్థ్యాలను పెంపొందించడంపై ఈ శిక్షణలో ప్రధానంగా దృష్టి సారించారు.పట్టణ పాలనను బలోపేతం చేయడం, అధికారుల సామర్థ్యాలను పెంపొందించడం, పట్టణ పారిశుధ్యం మరియు ఘన వ్యర్థాల నిర్వహణ సేవలను మెరుగుపరచడం పట్ల సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిబద్ధతకు ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలుస్తుంది.

యుగంధర్ గౌడ్ పై పోలీస్ స్టేషన్లో ఎక్సైజ్ ఎస్ఐల ఫిర్యాదు ఫిర్యాదు..

ఎక్సైజ్ శాఖలో పనిచేసే ఎస్ఐలపై లంచాలు తీసుకుంటున్నారని ఎస్ఐలపై అసత్య ఆరోపణలు చేయడంపై మూకుమ్మడిగా ఫిర్యాదు..
270 ఎస్సైలు ఎస్సైలు యుగేందర్ గౌడ్ పై ఫిర్యాదు.

హైదరాబాదు నవంబర్ 12 దిన తెలంగాణ

బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ చేసిన అసత్య ఆరోపణలను ఖండిస్తు అబిడ్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన 2020 బ్యాచ్ ప్రొహిబిషన్ ఉ ఎక్సైజ్ సబ్-ఇన్స్పెక్టర్లుహైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఈ నెల 07-11-2026న బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్, తెలంగాణ ప్రొహిబిషన్ ఉ ఎక్సైజ్ కమిషనర్ మరియు 2020 బ్యాచ్ ఎక్సైజ్ సబ్-ఇన్స్పెక్టర్లపై చేసిన ఆరోపణలను సత్య దూరమని వారంతా ముక్తకంఠంతో ఖండించారు.

?వారి శిక్షణ కాలాన్ని చట్టవిరుద్ధంగా కుదించారని, కమిషనర్ ఒక్కో ఎస్సై నుండి రూ. 30,000 వసూలు చేశారని ఆయన చేసిన వ్యాఖ్యలు వారిని తీవ్ర మనోవేదనకు గురిచేసాయని, ఈ ఆరోపణలు పూర్తి అవాస్తవం, ఆధారరహితం మరియు కమిషనర్ గారికి, ప్రభుత్వానికి, అలాగే 2020 బ్యాచ్ ఎస్సైల ప్రతిష్టకు భంగం కలిగించే దురుద్దేశంతో కూడినవని తెలిపారు.

శిక్షణ కాలానికి సంబంధించిన అంశం ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉందని తెలిపారు.

?రాచాల యుగంధర్ గౌడ్ అధికారులను మరియు సిబ్బందిని బ్లాక్‌మెయిల్ చేస్తూ, వేధిస్తున్నారని, ఎస్ఐల విధులకు భంగం కలిగిస్తూ ఆఫీసు కార్యకలాపాలను స్తంభింపజేయడానికి ఆయన నిరంతరశీ ప్రయత్నిస్తున్నాడని 2020 బ్యాచ్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు అన్నారు.

1.1 కేజీల గంజాయి పట్టివేత..

ముగ్గురు పై కేసు నమోదు ఒకరి అరెస్ట్..

హైదరాబాదు నవంబర్ 12 జన తెలంగాణ

దూల్‌పేట్ లోని గంగాబౌలి ప్రాంతంలో గంజాయి అమ్మకాలు చదువుతున్న మౌనిక(36) ను దూల్‌పేట్ ఎక్సైజ్ సీఐలు సిబ్బంది అరెస్టు చేశారు.



నిందితురాలి వద్ద 1.1 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

ఈ కేసులో మౌనికతో పాటు జయబాయి, శివాని సింగ్ లపై కూడా కేసు నమోదు చేశారు.

వీరిద్దరూ పరారీ లో ఉన్నట్లు సీఐ ప్రవీణ్ కుమార్, విప్లవ కుమార్ రెడ్డి, వెంకన్న తెలిపారు.

గంజాయి పట్టుకున్న కేసులో సిబ్బంది జనార్దన్ రెడ్డి, రిజ్వాన్, బీరయ్య, సూర్య, సహజ, అనిత, నాగరాజు, నవీన్ లు ఉన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం నవంబర్ 13, 2026

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- కేశంపేట మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శ్రీకారం
- నూతన రేషన్ దుకాణాల ప్రారంభం, 131 మందికి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ





కేశంపేట: గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను చేరువ చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. గురువారం ఆయన కేశంపేట మండలంలోని దేవునిగుడి తండా, రాగ్యతండా, చింతకుంటపల్లి, పాటిగడ్డ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల ప్రారంభం.. కార్డుల అందజేత:

పర్యటనలో భాగంగా దేవునిగుడి తండా, చింతకుంటపల్లి, పాటిగడ్డ గ్రామాల్లో నూతన రేషన్ దుకాణాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మొత్తం 131 మంది లబ్ధిదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఇందులో దేవునిగుడి తండాలో 40 మందికి, చింతకుంటపల్లిలో 54 మందికి, పాటిగడ్డలో 37 మందికి కార్డులు పంపిణీ చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో భూగర్భ మురుగునీటి పారుదల (అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ) పనులకు శంకుస్థాపన చేశారు.

తాగునీరు, సామాజిక భవనాలకు హామీ:

రాగ్యతండాలో నెలకొన్న తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు అవసరమైన పైపులైన్, గేట్‌వాల్ మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే గ్రామస్థులకు హామీ ఇచ్చారు. చింతకుంటపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, గ్రామంలో ఎస్సీ సామాజిక భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానన్నారు. అలాగే, మహిళా సంఘాల భవన నిర్మాణానికి ఆర్థిక సహాయంతో పాటు సమావేశాల నిర్వహణకు కుర్చీలు, బీరువాలు, జమఖానాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

పాల్గొన్న ప్రముఖులు:

ఈ కార్యక్రమంలో కొత్తపేట సింగిల్ విండో చైర్మన్ యెన్నం శ్రీధర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, ఎంపీడీవో రవిచంద్ర రెడ్డి, తహశీల్దార్ రాజేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్ అప్పా, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్, కల్లు సాయిలు, నాయకులు బాలరాజు గౌడ్, రఘు నాయక్, వీరేశ్, చంద్రపాల్ రెడ్డి, జాంగారి రవి, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కూలి రేట్లు పెంచాలి.. పేదలకు ప్రభుత్వ భూములు పంచాలి

- నవంబర్ 15న నల్గొండలో జరిగే కిసాన్ సభ బహిరంగ సభను జయప్రదం చేయాలి
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొప్పని పద్మ





తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక సుందరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొప్పని పద్మ మాట్లాడుతూ.. ఉత్పత్తిని సృష్టిస్తున్న శ్రామిక వర్గానికి అన్యాయం చేసే విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు గడుస్తున్నా నేటికీ కూలి పనులు కల్పించాలని, ఇంటి స్థలాలు ఇవ్వాలని పేదలు అడుక్కునే దుస్థితి కొనసాగుతోందని, ఇందుకు పాలకుల విధానాలే కారణమని అన్నారు. దేశంలో 90 శాతం ఉన్న కార్మిక, కర్షకుల ప్రయోజనాలను కాపాడాల్సిన ప్రభుత్వాలు, కేవలం 10 శాతం ఉన్న కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తున్నాయని ఆరోపించారు. ప్రతి పేదవాడికి భూమి ఉండాలని, చేతినిండా పని దొరకాలని, ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయాలని, వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లాలో అనేక మంది పెత్తందారులు మిగులు భూములను ఆక్రమించుకుంటున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. పేదలు గుడిసెలు వేసుకునేందుకు స్థలం అడిగితే ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై నవంబర్ 15 నుంచి 18 వరకు నల్గొండలో అఖిల భారత కిసాన్ సభ మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబర్ 15న జరిగే బహిరంగ సభకు సంగారెడ్డి జిల్లా నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బి. రామచందర్, కార్యదర్శి ఎం. నర్సింహులు, టి.ఏ. శోభు, చంద్రన్న, దశరథ్, శేఖర్, నర్సింలు, రాజు, కుమార్, వినోద, ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప దేవస్థానానికి "మాద్రి పృథ్వీరాజ్" రూ.7,00,116 విరాళం

- మాద్రి పృథ్వీరాజ్ ను సన్మానించిన ఆలయ కమిటీ



దేవాలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తనవంతు సహకారం అందించడంలో ముందుండే బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ పరిధిలోని బీరంగూడలో నిర్మాణంలో ఉన్న శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవస్థాన అభివృద్ధికి ఏడు లక్షల నూట పదహారు రూపాయలు భారీ విరాళాన్ని అందజేశారు. ముఖ్యంగా దేవస్థానంలో ద్వారపాలకుల మండపం నిర్మాణం కోసం ఈ మొత్తాన్ని అందించారు. ఈ నెల 22న నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని పురస్కరించుకొని మాద్రి పృథ్వీరాజ్ దేవస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో సమావేశమై విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ ఏర్పాట్లు, దేవస్థాన నిర్మాణ పనులు, భవిష్యత్తులో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం దేవస్థాన అభివృద్ధికి తనవంతు సహకారంగా రూ.7,00,116 విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలకు దేవాలయాలు ప్రతీకలని అన్నారు. దేవాలయాలు కేవలం ప్రార్థనా మందిరాలకే పరిమితం కాకుండా భక్తి, ఐక్యత, సేవాభావం, సామాజిక సమైక్యతను పెంపొందించే పవిత్ర కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. దేవాలయాల పరిరక్షణ, అభివృద్ధి ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు భక్తులు, దాతలు తమవంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులోనూ దేవాలయాల అభివృద్ధికి, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలకు తన సహాయ సహకారాలు కొనసాగిస్తానని తెలిపారు.

దేవస్థాన అభివృద్ధికి రూ.7,00,116 విరాళం అందించిన మాద్రి పృథ్వీరాజ్‌ను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన అందించిన విరాళం ద్వారపాలకుల మండపం నిర్మాణంతో పాటు దేవస్థాన అభివృద్ధి పనులకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రముఖులు, అయ్యప్ప స్వామి భక్తులు, ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం స్వర్ణోత్సవాలకు ఆహ్వానం



గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించనున్న స్వర్ణోత్సవాల కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ శ్రీ ఎలగందుల రమణ అన్న గారికి, సికింద్రాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ ఎం. అంజన్ కుమార్ యాదవ్ గారికి అందజేసి ఘనంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కత్తుల సుదర్శన్ రావు గారు, ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రాజునేత గారు, కోశాధికారి ఎలగందుల అంజయ్య గారు, ఉపాధ్యక్షులు బొమ్మర్ల సతీష్ కుమార్ గారు, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ గారు, ముషీరాబాద్ నియోజకవర్గం పద్మశాలి సంఘం అధ్యక్షులు అత్తినగరం సుదేష్ గారు, కార్యదర్శులు వనం శ్రీనివాస్ గారు, ఎస్.ఎస్. చక్రధర్ గారు, ఎస్.ఎస్. జయరాజు గారు, మునిపల్లి నరేందర్ గారు, వైస్ ప్రెసిడెంట్ మంద మురళి గారు తదితరులు పాల్గొన్నారు.

కార్తీక కాంతులతో మెరిసిపోయిన షాద్‌నగర్ రుద్రాక్ష ఆలయం.. 551 దీపాలతో భక్తుల విశేష పూజలు!



పవిత్ర కార్తీక మాసం సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని బైపాస్ రోడ్డు, శివ హనుమాన్ కాలనీలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ రుద్రాక్ష శివ హనుమాన్ దేవాలయంలో గురువారం సాయంత్రం దీపారాధన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది.

?కార్తీక మాస విశిష్టతను పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో భక్తులు ఏకంగా 551 మట్టి దీపాలను వెలిగించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందలాది దీపాల కాంతులతో ఆలయ పరిసరాలన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. భక్తుల శివనామస్మరణ, భజనలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.

?ప్రతిరోజూ దీపారాధన.. భక్తులకు ఆలయ కమిటీ ఆహ్వానం:

ఈ సందర్భంగా శ్రీ రుద్రాక్ష దేవాలయ అభివృద్ధి కమిటీ మరియు శ్రీ రుద్రాక్ష భజన మండలి సభ్యులు మాట్లాడుతూ.. పవిత్ర కార్తీక మాసం ముగిసే వరకు దేవాలయంలో ప్రతిరోజూ సాయంత్రం ప్రత్యేక పూజలు, సామూహిక దీపారాధన కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో కాలనీవాసులు, పరిసర ప్రాంతాల భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

102 మద్యం బాటిళ్ల పట్టివేత..



హైదరాబాద్ నవంబర్ 12 జన తెలంగాణ

శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుంచి గోవా తో పాటు ఇతర ప్రాంతాల నుంచి మద్యం వస్తుందని సమాచారం మేరకు ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ సి అండ్ డి టీం ల సి ఐ లు వెంకటేశ్వర రెడ్డి,నాగరాజు సిబ్బంది కలిసి పహాడ్ షరీఫ్ వద్ద తనిఖీలు చేపట్టారు.

తనిఖీల్లో 102 మద్యం బాటిలను స్వాధీనం చేసుకున్నారు.

పట్టుబడిన మద్యం బాటిల్లను శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐలు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ చట్టం ప్రకారం ఉద్యోగుల పదోన్నతుల్లో మాదిగలకు న్యాయం జరగాలి

పోలీసు, విద్యుత్, విద్యా, రవాణా శాఖల్లోనూ వర్గీకరణ అమలుకు చర్యలు తీసుకోవాలి

సంక్షేమ ఈమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు మాదిగ ఎంప్లాయీస్ జాగృతి వినతి

హైదరాబాద్: నవంబర్ 12 జన తెలంగాణ

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం అమలులో భాగంగా ప్రభుత్వ ఉద్యోగుల పదోన్నతుల్లోనూ వర్గీకరణ విధానాన్ని పకడ్బందీగా అమలు చేసి, మాదిగ ఉద్యోగులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని మాదిగ ఎంప్లాయీస్ జాగృతి నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా పోలీసు, విద్యుత్, విద్యా, రవాణా తదితర శాఖల్లో చేపట్టనున్న పదోన్నతుల ప్రక్రియలో ఎస్సీ వర్గీకరణ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని మాదిగ ఎంప్లాయీస్ జాగృతి నాయకులు విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు గురువారం రాత్రి తెలంగాణ రాష్ట్ర డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని మంత్రి చాంబర్‌లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారిని మాదిగ ఎంప్లాయీస్ జాగృతి నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. సంఘ గౌరవ సలహాదారు డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ చట్టం చేసిన ప్రభుత్వానికి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి కి , అందుకు కృషి చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు నాయకులు అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ చట్టం విద్య, ఉద్యోగ నియామకాలకే పరిమితం కాకుండా ప్రభుత్వ ఉద్యోగుల పదోన్నతుల్లోనూ సమర్థవంతంగా అమలయ్యేలా ప్రభుత్వం ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని కోరారు. ప్రస్తుతం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఎస్సీ ఉద్యోగుల పదోన్నతుల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో వర్గీకరణ స్ఫూర్తికి అనుగుణంగా అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు.

త్వరలో చేపట్టనున్న పోలీసు శాఖలోని పదోన్నతులతో పాటు డీఎస్పీ నుంచి అదనపు ఎస్పీ స్థాయికి జరిగే పదోన్నతుల్లోనూ ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యా, రవాణా శాఖల్లో చేపట్టే పదోన్నతుల్లోనూ ఇదే విధానాన్ని అనుసరించాలని కోరారు. విద్యుత్ శాఖలో పదోన్నతుల ప్రక్రియ ప్రారంభం కానున్నందున అక్కడ కూడా వర్గీకరణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి మాదిగ ఉద్యోగులకు న్యాయమైన అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

వర్గీకరణ అమలుతో మాదిగ ఉద్యోగులకు పదోన్నతుల్లో తగిన ప్రాతినిధ్యం లభించడంతో పాటు, దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న న్యాయమైన అవకాశాలు అందుతాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి శాఖలోనూ చట్ట నిబంధనల అమలును ఉన్నతాధికారుల ద్వారా పర్యవేక్షించి, ఏ దశలోనూ మాదిగ ఉద్యోగులకు అన్యాయం జరగకుండా చూడాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

ఈ కార్యక్రమంలో మాదిగ ఎంప్లాయీస్ జాగృతి నాయకులు రవీందర్, సంతోష్, జనార్ధన్, శ్రీనివాసులు, భాస్కర్, అంబేద్కర్, నాగమయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంసీఆర్ హెచ్ ఆర్డీ బోధి పెవిలియన్ లో వైద్య ఆరోగ్య శాఖ పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష..

హైదరాబాదు నవంబర్ 12 జన తెలంగాణ

హాజరైన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ వేం నరేందర్ రెడ్డి,వైద్య శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్. చోంగ్తు, సీఎంవో కార్యదర్శి మాణిక్ రాజ్, ఆర్థిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ , రవాణా, రోడ్లు, భవనాల శాఖ కార్యదర్శి ఇలంబర్తి ,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ముషర్రఫ్ అలీ ఫారూఖీ , +ఎవీజ కమిషనర్ ఆర్. వి. కర్ణన్ , రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ జజూ హనుమంత్ కొండిబా ,

వైద్య విద్య సంచాలకులు డాక్టర్ ఎన్. వాణి ,నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాహుల్ దేవరాజ్, ఎమీ సనత్‌నగర్ డైరెక్టర్ డాక్టర్ నరేందర్, ఇతర ఉన్నతాధికారులు.

విదేశీ ప్రతినిధులకు సాదర స్వాగతం

హైదరాబాద్ నవంబర్ 12 జన తెలంగాణ



నేటి నుంచి రెండు రోజుల పాటు హైదరాబాద్ లోని హైటెక్స్ లో జరగనున్న భారత్ సమ్మిట్ లో పాల్గొనేందుకు హైదరాబాద్ కు విచ్చేసిన విదేశీ ప్రతినిధులకు సాదర స్వాగతం పలికిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ తదితరులు

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం నవంబర్ 13, 2026

పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- 751 మంది నూతన లబ్ధిదారులకు 'చేయూత' పింఛన్ల ప్రొసీడింగ్స్ పంపిణీ





సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన నిరుపేదలకు అండగా నిలవడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని షాద్‌నగర్ ఎమ్మెల్యే, వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ అధ్యక్షతన గురువారం 'చేయూత' పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే, పట్టణానికి నూతనంగా మంజూరైన 751 మంది లబ్ధిదారులకు పింఛన్ మంజూరు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, నేత, గీత కార్మికులకు చేయూత పింఛన్లు ఎంతో ఆసరాగా నిలుస్తాయని పేర్కొన్నారు. గతంలో మాదిరిగా కాకుండా, అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్ మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ అగ్గనూర్ విశాల విశ్వం,సి పెంటయ్య, మురళీమోహన్, రాజు నాయక్, కొప్పునూరి ప్రవీణ్, శిరీష అనిల్ కుమార్, బచ్చలి నరేష నాజియా బేగం,ఆరిఫా బేగం, అశోక్ ,జి టి వసంత శ్రీనివాస్, అనితా రఘునాథ యాదవ్,,జయలక్ష్మి కిషోర్, వాణి శ్రీ పాండు రంగారెడ్డి,పి గోపాల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ ముదిరాజ్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖదీర్ సుజీవన్, రాజేందర్ రెడ్డి, సాదిక్, మూబారక్ అలీ ఖాన్, సర్వర్ పాషా, సీనియర్ నాయకుడు రఘు నాయక్, బాలరాజ్ గౌడ్ బాలరాజు గౌడ్, జాం గారి రవి, శ్రీశైలం గౌడ్, మనీష్ మాధవలు యాదవ్, తంగడపల్లి శంకర్,మంగ అశోక్, రవితేజ, యాదగిరి యాదవ్, అర్జున్ లక్ష్మణ్ ,గంగమోని సత్తయ్యశ్రీనివాస్ రెడ్డి,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎం దుర్గాప్రసాద్ పై తహశిల్దర్ సీరియస్

- క్వింటల్ వడ్లకు ఏడు నుండి ఎనిమిది కిలోలు తరుగు తీయడం సరికాదని చెప్పారు
- జిల్లా కలెక్టర్ తో చర్చించి రైతులకు పూర్తి సహకారం అందిస్తానని హామీ
- ఇకనైనా రైతులకు న్యాయం చేయాలని ఏపీఎం సీసీ ని హెచ్చరించారు





మెదక్ జిల్లా చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో రైతులు వారి గోడు తహశిల్దర్ బాలలక్ష్మి కి విన్నవించుకోగ బుధవారం రోజున అనంతసాగర్ ఐ కే పి కేంద్రాని సందర్శించడం జరిగింది అక్కడ జరిగే దారుణాలు అంతో ఇంతో కాదు ఏకంగా ఒక క్వింటల్ ధన్యనికి 7నుండి 8కిలోల తరుగు తీస్తున్న ఏపీఎం సీసీ సి ఏ లపై మండిపడ్డారు మరియు రైతుల నుండి హమాలీ రూపంలో 40 నుంచి 45 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నారని అది సరికాదని రైతులకు సంబంధించిన హమాలీ గాని దారాల ఖర్చు ప్రభుత్వమే చెల్లిస్తుందని మరోసారి గుర్తు చేశారు రైతులని మోసం చేసి ఎం సాధిస్తారని వారిని హెచ్చరించారు రైతులకు తగిన న్యాయం కోసం ఉన్నంతధికారులతో మాట్లాడి పూర్తి నివేదికతో కలెక్టర్ గారితో చర్చించి పూర్తి సహాయ సహకారాలు రైతులకు అందిస్తామని హామీ చేసారు,

అధికారులపై రైతులు మండిపడ్డారు

మా రైతులను అన్యాయంగా దోచుకుంటున్నారని అనంతసాగర్ రైతులు ఎమ్మార్వో ని ఆశ్రయించారు గత పది సంవత్సరాల నుంచి రైతుల ముక్కు పిండి రైతుల నుండి అధిక ధాన్యం అధిక డబ్బు అధికారులు తీసుకొని మమ్ములను నిలువెత్తు ముంచాలని వారు వెల్లడించారు గత సంవత్సరం ఒక లారీలో నుండి నాలుగు బస్తాలు కింద పడ్డాయి దానికోసం దాదాపు ఇరువైల్లారీల నుండి ధాన్యాన్ని తరుగు రూపంలో కట్ చేస్తూ మమ్మల్ని వేధింపులకు గురి చేశారని అనంతసాగర్ రైతులు ఏపిఎం సిసి సిఏ పై మండిపడ్డారు

పటాన్‌చెరు పీఎఫ్ కార్యాలయం తరలింపుపై భగ్గుమన్న నిరసన గళం

- తరలింపు ప్రతిపాదనను వ్యతిరేకించిన ఎంపీ రఘునందన్ రావు
- ఖాజాగూడకు తరలిస్తే కార్మికులకు ఇబ్బందులు
- కర్దానూర్‌లో ప్రభుత్వ స్థలం కేటాయించేలా చర్యలకు ఎంపీ హామీ
- పటాన్‌చెరులోనే పీఎఫ్ కార్యాలయం కొనసాగించాలి
- కార్యాలయాన్ని తరలిస్తే పోరాటం తప్పదు, కార్మికుల పక్షాన పోరాటం
- సొంత భవనం నిర్మించాలని సిఐటియు డిమాండ్
- పారిశ్రామిక ప్రాంత కార్మికుల ప్రయోజనాలు కాపాడాలి
- ప్రభుత్వం తరలింపు ఆలోచన విరమించుకోవాలి
- సిఐటియు జిల్లా అధ్యక్షుడు అతిమేల మానిక్ హెచ్చరిక





పటాన్‌చెరు నియోజకవర్గం కొనసాగుతున్న ఉద్యోగుల భవిష్య నిధి అయిన పీఎఫ్ ప్రాంతీయ కార్యాలయాన్ని ఖాజాగూడకు తరలించాలనే ప్రతిపాదనపై నిరసన గళం వినిపిస్తోంది. పీఎఫ్ కార్యాలయాన్ని పటాన్‌చెరు నుంచి తరలించవద్దంటూ మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, సిఐటియు నాయకులు తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు.

కార్యాలయం ఇక్కడే కొనసాగాలి.. ఎంపీ రఘునందన్ రావు

పటాన్‌చెరులో కొనసాగుతున్న పీఎఫ్ ప్రాంతీయ కార్యాలయాన్ని ఖాజాగూడకు తరలించే ప్రతిపాదనను ఎంపీ మాధవనేని రఘునందన్ రావు తీవ్రంగా వ్యతిరేకించారు. పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో పెద్ద సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు పనిచేస్తున్నారని, ఈ ప్రాంతానికి చెందిన 200 మందికి పైగా సబ్‌స్క్రైబర్లకు పీఎఫ్ సేవలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని పేర్కొన్నారు. కార్యాలయాన్ని దూర ప్రాంతానికి తరలిస్తే ఉద్యోగులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులకు వివరించారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో సమావేశమైన ఎంపీ, పీఎఫ్ కార్యాలయాన్ని పటాన్‌చెరులోనే కొనసాగించాలని సూచించారు. కార్యాలయ నిర్వహణకు అవసరమైన స్థలాన్ని కర్దానూర్ వద్ద ఏర్పాటు చేసేందుకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే పటాన్‌చెరు బస్టాండ్‌పై నిరుపయోగంగా ఉన్న మొదటి, రెండవ అంతస్తులను పరిశీలించారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి పూర్తి స్థాయిలో పటాన్‌చెరు నుంచే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎంపీ తెలిపారు.

తరలిస్తే ప్రతిఘటన తప్పదు.. సిఐటియు హెచ్చరిక

పీఎఫ్ కార్యాలయాన్ని పటాన్‌చెరు నుంచి ఖాజాగూడకు తరలించాలనే ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. కార్యాలయాన్ని తరలిస్తే కార్మికుల పక్షాన ప్రతిఘటన తప్పదని పత్రికా ప్రకటనలో హెచ్చరించారు. పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతం ఆసియా ఖండంలోనే అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతాల్లో ఒకటిగా పేరుగాంచిందని, పాశమైలారం, రామచంద్రాపురం, జిన్నారం, కాజిపల్లి, బొల్లారం, బొంతపల్లి, గుమ్మడిదల, గడ్డపోతారం, సుల్తాన్‌పూర్, సంగారెడ్డి, సదాశివపేట, హత్నూర, కొండాపూర్, జహీరాబాద్ తదితర ప్రాంతాల్లో వందలాది పరిశ్రమలు ఉన్నాయని తెలిపారు. వేలాది మంది కార్మికులు, ఉద్యోగులు ఈ పరిశ్రమల్లో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఇంతటి విస్తారమైన పారిశ్రామిక ప్రాంతానికి సేవలందిస్తున్న పీఎఫ్ కార్యాలయాన్ని ఖాజాగూడకు తరలించడం కార్మికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని అన్నారు. పటాన్‌చెరు, ఇస్నాపూర్, కర్దానూర్ లేదా పాశమైలారం ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలం కేటాయించి పీఎఫ్ కార్యాలయానికి సొంత భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యాలయ తరలింపు ప్రతిపాదనను వెంటనే విరమించుకోకపోతే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పోరాటం చేపడతామని అతిమేల మానిక్ హెచ్చరించారు.

వ్యవసాయం మా కుటుంబ వారసత్వం: ఈర్ల రాజు

- పదిమందికి ఉపాధి కల్పించడమే లక్ష్యం
- మామిడి, జామ తోటలతో పాటు చేపల పెంపకంపై ప్రత్యేక దృష్టి
- బీజేపీ నేత ఈర్ల రాజు ముదిరాజ్





పటాన్చెరువు నియోజకవర్గం వ్యవసాయం తమ కుటుంబానికి తరతరాలుగా వస్తున్న వారసత్వమని, రాజకీయాలతో పాటు వ్యవసాయ రంగ అభివృద్ధికి కూడా తన వంతు కృషి చేస్తానని బీరంగూడ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ తెలిపారు. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం బూరుగుపల్లి గ్రామంలోని తన సొంత వ్యవసాయ క్షేత్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సాగు చేస్తున్న మామిడి, జామ తోటలను, చేపల చెరువును పరిశీలించారు. తోటల్లో మొక్కల పెరుగుదల, నీటి నిర్వహణ, ఎరువుల వినియోగం, తెగుళ్ల నివారణ తదితర అంశాలపై అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయం కేవలం వృత్తి మాత్రమే కాదని, అది మన సంస్కృతి, సంప్రదాయం, జీవనాధారమని పేర్కొన్నారు. రైతు బాగుంటేనే సమాజం బాగుంటుందని అన్నారు. వ్యవసాయంపై ఉన్న ఆసక్తితో మామిడి, జామ తోటలతో పాటు చేపల పెంపకాన్ని చేపట్టినట్లు తెలిపారు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు పదిమందికి ఉపాధి కల్పించాలన్నదే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రాజకీయాల్లో ప్రజాసేవ ఎంత ముఖ్యమో, వ్యవసాయ రంగంలో కష్టపడే వారికి ఉపాధి కల్పించడం కూడా అంతే ముఖ్యమన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అందిపుచ్చుకుంటూ నీటిని పొదుపుగా వినియోగించడం, మొక్కలకు అవసరమైన పోషకాలను సరైన సమయంలో అందించడం ద్వారా నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. యువత వ్యవసాయం వైపు ఆసక్తి చూపాలని, వ్యవసాయం లాభసాటిగా మారి రైతు కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలని

జల మహోత్సవ వేడుకలు



మెదక్ జిల్లా చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో గురువారం రోజున నీటి పొదుపుకై ఉన్నత అధికారులు సమీక్షించారు ఎల్ ని నో ప్రభావంతో వర్షపాతం తక్కువ కావడంతో రాజకీయాల్లో చెరువులలో తగినంత నీరు లేక భూగర్భ జలాలు ఇప్పటికే మూడు మీటర్ల వ్యవధిలో అడుగంటాయి రానున్న రోజుల్లో సుమారు ఇంకో 6 నుంచి 7 మీటర్ల లోతులో అడుగంటడానికి ఆస్కారం ఉన్నందున అధికారులు ప్రజలను ముందే సూచిస్తున్నారు ప్రభావంతో తగినంత కరెంట్ పవర్ తగినంత వర్షపాతం లేనందున ప్రజలు ముందు కాలంలో ఇబ్బందులకు ఎదురుకోకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని అధికారులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బాల లక్ష్మి సర్పంచ్ వెంకటేశం గారి శ్రీధర్ సెక్రెటరీ సునందరాజ్ ఉపసర్ప స్వామి వార్డు సభ్యులు వెంకటేశంగారి సిద్ధిరాములు ఆర్కే రమేష్ మాసైపేట్ శ్రీనివాస్ మెండే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

నూతనంగా వచ్చిన ఎస్సై తిరుపతి సార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన రామేశ్వరం



ఈరోజు కొడకండ్ల మండల పోలీస్ స్టేషన్ లో నూతనంగా వచ్చిన ఎస్సై తిరుపతి సార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన రామేశ్వరం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నర్ర మహేష్ కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుగులోతు నరసింహ నాయక్ (దూరూ)పాలకుర్తి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు జాటోతు రామ్ నాయక్ మాజీ వార్డ్ నెంబర్ గువ్వ సోమేష్ వీరేష్ శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిది



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.గురువారం పరిగి మండలం చిట్యాల గ్రామానికి చెందిన యం.ఎల్లయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 1,40,000 రూపాయలు చెక్కును ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో పరిగి మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజ పుల్లారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి.వెంకట రాములు, పరిగి పట్టణ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ అనంత గారి సాయిరాం,గనేమోని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటరామిరెడ్డి,బాదం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావం -- నేపథ్యంలో ఆరుతడి పంటలు, మొగ్గ చూపాలి



జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్

ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గే అవకాశం ఉండటం, భూగర్భ జలమట్టాలు పడిపోవడం, సాగునీటి వనరుల్లో నీటి లభ్యత తగ్గుతున్న నేపథ్యంలో రైతులు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు ప్రణాళికను రూపొందించుకోవాలని చేగుంట మండలం లోని అనంతసాగర్ గ్రామసభ లో జిల్లా వ్యవసాయధికారి దేవుకుమార్ సూచించారు.నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండించే ఆరుతడి పంటలైన జొన్న, మొక్కజొన్న, సజ్జ, కంది, పెసర, మినుము, శనగ వంటి పంటలను సాగు చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ వి . శ్రీధర్, ఉప సర్పంచ్ స్వామి, వార్డు మెంబెర్స్, తాసిల్దార్ బాల్ లక్ష్మి , ఎంపీడీఓ చిన్న రెడ్డి,,హరిప్రసాద్ , ఇరిగేషన్ ఎ ఈ , ఎలక్ట్రిసిటీ ఎఈ , హోసింగ్ ఎ ఈ , ఏపీ ఓ , ఏఈవో రైతులు పాలుగోన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం నవంబర్ 13, 2026

డిసెంబర్ 11న విడుదలకు సిద్ధమైన 'ప్యారడాక్స్ హరికథ'..

రొమాంటిక్ మెలోడీ 'గుప్పెడంత ప్రేమ' సాంగ్ విడుదల!

డిసెంబర్ 11 న 'పారడాక్స్ హరికథ' చిత్రం విడుదల....'గుప్పెడంత ప్రేమ' సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో చిత్రయూనిట్

జన తెలంగాణ సినిమా

ఐరావత సినీ కలర్స్, అగ్‌మైన్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌ల మీద కడ్లూరి అశోక్ , రాంపురం వెంకటేశ్వర్ రెడ్డి సమర్పణలో రంజిత్ కుమార్ గౌడ్, వివేకానంద, రఘు బల్లా, కవిత గోర నిర్మించిన చిత్రం 'పారడాక్స్ హరికథ'. ఈ సినిమాకి అనుదీప్ రెడ్డి కొతూరు (ఏఆర్‌కే) దర్శకత్వం వహించారు. ఈ మూవీలో కిరణ్, రంజిత్, అఖిల రామ్, లావణ్య రెడ్డి, కీర్తి, మన్యం భాస్కర్ తదితరులు కీలక పాత్రలను పోషించారు. ఈ సినిమాని డిసెంబర్ 11న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో ఈ చిత్రం నుంచి 'గుప్పెడంత ప్రేమ' అంటూ సాగే ప్రేమ గీతాన్ని బుధవారం నాడు విడుదల చేశారు.ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమంలో..

నటుడు కేదార్ శంకర్ మాట్లాడుతూ .. "పారడాక్స్ హరికథ' చిత్రంలోని విజువల్స్ చూశాను. హీరో, హీరోయిన్లు బాగున్నారు. చిన్న చిత్రాలు పెద్ద హిట్ అవుతున్నాయి. ఈ సినిమా కూడా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

నటుడు అంబరీష్ మాట్లాడుతూ .. 'హిస్టారిక్‌లోని మూమెంట్‌ని తీసుకుని ప్రస్తుత తరానికి తగ్గట్టుగా 'పారడాక్స్ హరికథ'ను తెరకెక్కించారు. ఇందులో మంచి మెసెజ్ ఉంటుందోని అర్థం అవుతోంది. ఈ సినిమా మంచి హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. టీంకు ఆల్ ది బెస్ట్' అని అన్నారు.

దర్శకుడు అనుదీప్ రెడ్డి మాట్లాడుతూ .. "పారడాక్స్ హరికథ' సాంగ్ లాంచ్‌కి వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఈ ప్రయాణంలో సపోర్ట్ చేసిన నా నిర్మాతలకు థాంక్స్.

ఈ హరికథ సినిమా వినూత్నమైన సినిమా అని, తెలుగు చిన్న చిత్రాల హిట్ జాబితాలో ఈ సినిమా కచ్చితంగా చేరుతుందని, తెలుగు చిత్రాలలో ఇప్పటివరకు రాని ఒక కొత్త తరహా అంశం ఉందన్ని , అది ప్రేక్షకులకు కొత్త తరహా అనుభూతి ఇస్తుందని తెలుపుతూ డిసెంబర్ 11న రిలీజ్ అవుతున్న సినిమాను ప్రజలందరూ ఆదరించాలని కోరారు.

నిర్మాత అశోక్ కడ్లూరి మాట్లాడుతూ .. "పారడాక్స్ హరికథ' గొప్ప చిత్రంగా నిలుస్తుంది. ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా ఉంటుంది. ఈ మూవీ కోసం అందరూ కష్టపడి పని చేశారు. అన్ని రకాల హంగులతో రాబోతోన్న ఈ చిత్రం పెద్ద హిట్ అవుతుందని తెలిపారు.



లావణ్య రెడ్డి మాట్లాడుతూ .. "పారడాక్స్ హరికథ' కోసం టీం అంతా కలిసి ఎంతో కష్టపడ్డాం. మొత్తానికి సినిమా కంప్లీట్ చేశాం. రిలీజ్ విషయంలో మేం సవాళ్లు ఎదుర్కొంటున్నాం. 'హరికథ'లో అద్భుతమైన కంటెంట్ ఉంటుంది. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది. మాకు మీడియా, ఆడియెన్స్ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ మహవీర్ మాట్లాడుతూ .. "పారడాక్స్ హరికథ'కు అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. ఈ మూవీ కోసం అనుదీప్ గారు ఎంతో కష్టపడ్డారు. ఇదొక మంచి చిత్రంగా నిలుస్తుంది' అని అన్నారు.

నటుడు కిరణ్ మాట్లాడుతూ .. "పారడాక్స్ హరికథ' జర్నీలో అనుదీప్ నుంచి ఎంతో నేర్చుకున్నాను. కథ విన్న వెంటనే నాకు ఎంతో నచ్చింది. ఇలాంటి కథ రావాలని ప్రతీ ఒక్క యాక్టర్ అనుకుంటారు' అని అన్నారు.

అఖిల రామ్ మాట్లాడుతూ .. "పారడాక్స్ హరికథ' అద్భుతంగా వచ్చింది. 'మసూద'లో నన్ను ముసుగులో చూసి ఉంటారు. ఇప్పుడు ముసుగు తీసి వస్తున్నాను. అందరికీ ఈ సినిమా నచ్చుతుందని ఆశిస్తున్నాను' అని అన్నారు.

నటుడు మన్యం భాస్కర్ మాట్లాడుతూ .. "పారడాక్స్ హరికథ'లో అద్భుతమైన సబ్జెక్ట్ ఉంటుంది. ఇందులోని ప్రతీ పాత్ర బాగుంటుంది. గతాన్ని, వర్తమానాన్ని చక్కగా లింక్ చేశారు. అందరూ సినిమాని చూసి హిట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

ఘనంగా "బుస్సా ఫిల్మీ ఫోకస్ విజేత అవార్డ్స్"

సెకండ్ యానివర్సరీ అనౌన్స్‌మెంట్

ప్రముఖ నటుడు "చిత్రం శీను" చేతుల మీదుగా రెండో వార్షికోత్సవ ప్రకటన

జన తెలంగాణ సినిమా

తెలుగు సినీ పరిశ్రమలో తనదైన శైలిలో ముందుకు సాగుతున్న "బుస్సా ఫిల్మీ ఫోకస్ -- విజేత అవార్డ్స్" రెండో వార్షికోత్సవానికి శ్రీకారం చుట్టింది.

గత ఏడాది నిర్వహించిన తొలి వార్షికోత్సవం ఘన విజయాన్ని అందుకోవడంతో, అదే స్ఫూర్తితో రెండో వార్షికోత్సవ వేడుకలను మరింత ప్రతిష్టాత్మకంగా, మరింత వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి.

ఈ సందర్భంగా "బుస్సా ఫిల్మీ ఫోకస్ విజేత అవార్డ్స్" సెకండ్ యానివర్సరీ అనౌన్స్‌మెంట్‌ను ప్రముఖ నటుడు "చిత్రం శీను" చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు.

ఈ ప్రకటన కార్యక్రమం రెండో వార్షికోత్సవ వేడుకలకు ఉత్సాహభరితమైన ప్రారంభంగా నిలిచింది.

సినీ వివిధ రంగాల్లో ప్రతిభను గుర్తించడం... ప్రతిభావంతులను గౌరవించడం... సినీ ప్రముఖులను ఒకే వేదికపై సత్కరించడం అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న "బుస్సా ఫిల్మీ ఫోకస్ విజేత అవార్డ్స్" రెండో వార్షికోత్సవాన్ని కూడా మరింత ప్రత్యేకంగా నిర్వహించేందుకు సిద్ధమవుతోంది.

"మొదటి అడుగు విజయాన్ని ఇచ్చింది... ఆ విజయం మరింత బాధ్యతను పెంచింది. అదే స్ఫూర్తితో రెండో వార్షికోత్సవాన్ని మరింత బ్రహ్మాండంగా నిర్వహించాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం" అని బుస్సా ఫిల్మీ ఫోకస్ నిర్వాహకులు "బుస్సా బాలరాజు" తెలిపారు.

ఈ వేడుకలో ఎవరు సత్కారాలు అందుకోబోతున్నారు? ఎలాంటి ప్రత్యేక కార్యక్రమాలు ఉండబోతున్నాయి? వేడుక ఎక్కడ, ఎప్పుడు జరగనుంది? తదితర పూర్తి వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారు.



ఒక ఆలోచనగా మొదలై... ఒక వేదికగా ఎదిగి...

బుస్సా ఫిల్మీ ఫోకస్ విజేత అవార్డ్స్ ఇప్పుడు తన రెండో వార్షికోత్సవం వైపు అడుగులు వేస్తోంది.

ఈ ప్రయాణం వెనుక ఉన్న సంకల్పం ఒక్కటే...

"సినీ మరియు వివిధ రంగాల్లో కష్టపడే ప్రతి ప్రతిభకు గుర్తింపు రావాలి...

ప్రతిభకు తగిన గౌరవం దక్కాలి..."

అదే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ఈ అవార్డ్స్ వేడుకకు రెండో వార్షికోత్సవం మరో మైలురాయిగా నిలవనుంది.

త్వరలో మరిన్ని వివరాలతో...

బుస్సా ఫిల్మీ ఫోకస్ విజేత అవార్డ్స్ సెకండ్ యానివర్సరీ గ్రాండ్ సెలబ్రేషన్‌కు సిద్ధం కండి!

నవంబర్ 27న గ్రాండ్‌గా థియేటర్లలోకి రాబోతున్న యాక్షన్ థ్రిల్లర్ 'డేంజర్ బాయ్స్'

జన తెలంగాణ సినిమా

యువతతో పాటు అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే సరికొత్త కథాంశంతో తెరకెక్కిన చిత్రం 'డేంజర్ బాయ్స్' (చాప్టర్ క్లోజ్). వికాస్, రాధాభగవతి, అశ్వని హాసన్ ప్రధాన తారాగణంగా నటించిన ఈ చిత్రానికి ప్రతిభావంతుడైన దర్శకుడు అభిజిత్ తీర్థహళ్లి రచన, దర్శకత్వం వహించారు. ఈ క్రమంలో సినిమా అధికారిక విడుదల తేదీని ప్రకటిస్తూ మేకర్స్ సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. నవంబర్ 27వ తేదీన ఈ చిత్రాన్ని థియేటర్లలో అత్యంత ఘనంగా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.

విడుదలైన పోస్టర్‌లో ప్రధాన పాత్రధారులు రాత్రివేళ దట్టమైన అటవీ ప్రాంతంలో చేతిలో కాగడాలు, లాంతరు పట్టుకుని ఓ మిస్టరీని ఛేదించేందుకు వెతుకుతున్నట్లుగా కనిపించి.. సినిమాపై ఆసక్తిని పెంచేస్తున్నారు. ఉత్కంఠభరితమైన ఈ లుక్ సినిమాలోని థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌ను కళ్లకు కడుతోంది.

ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ.. "కుటుంబ భావోద్వేగాలతో నిండిన ఒక విలక్షణమైన యాక్షన్ థ్రిల్లర్‌గా దర్శకుడు అభిజిత్ తీర్థహళ్లి ఈ చిత్రాన్ని అద్భుతంగా మలిచారు. ఇందులో ప్రతి సన్నివేశం ప్రేక్షకులకు వంద శాతం వినోదాన్ని పంచుతుంది. ముఖ్యంగా హీరో పాత్ర చిత్రణ తెరపై మునుపెన్నడూ చూడని రీతిలో సరికొత్తగా సాగుతుంది. నేటి తరం ప్రేక్షకులు కోరుకునే ఆసక్తికర కథనం, సస్పెన్స్, ఫ్యామిలీ ఎమోషన్స్ ఇందులో సమపాళ్లలో ఉన్నాయి. ఇంతటి మంచి కంటెంట్ ఉన్న సినిమాను తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నందుకు ఎంతో సంతోషంగా, గర్వంగా ఉంది. నవంబర్ 27న థియేటర్లలో విడుదలవుతున్న మా 'డేంజర్ బాయ్స్' చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు ఆదరించి పెద్ద విజయం చేస్తారని ఆశిస్తున్నాం" అని అన్నారు.



విక్రాస్, రాధాభగవతి, అశ్వని హాసన్ తదితరులు నటించిన ఈ చిత్రానికి

మ్యూజిక్, సినిమాటోగ్రఫీ: సునాద్ గౌతమ్

రచన - దర్శకత్వం: అభిజిత్ తీర్థహళ్లి

నిర్మాతలు: వి.జి. మంజునాథ్ - పూర్ణిమ గౌడ్

"మాయలేడి" కొత్త తరహా మ్యూజికల్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్, ఆడియెన్స్ మా సినిమాను ఇష్టపడతారని నమ్ముతున్నాం - హీరో, ప్రొడ్యూసర్ రాకేష్ వర్రే



యంగ్ టాలెంటెడ్ హీరో, ప్యాషనేట్ ప్రొడ్యూసర్ రాకేష్ వర్రే చేస్తున్న కొత్త సినిమా "మాయలేడి". ఈ సినిమాలో రాకేష్ వర్రే హీరోగా నటిస్తూ క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు. రాకేష్ వర్రే గతంలో క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఎవరికీ చెప్పొద్దు, పేకమేడలు వంటి కంటెంట్ ఓరియెంటెడ్ మూవీస్ నిర్మించి అందరి ప్రశంసలు పొందారు. ఇప్పుడు "మాయలేడి"తో మరో ఇంట్రెస్టింగ్ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ సినిమాను దర్శకుడు ప్రశంకర్ రూపొందిస్తున్నారు. మధుమిత సర్కార్ హీరోయిన్ గా నటిస్తోంది. "మాయలేడి" సినిమా ఈ నెల 13న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు హీరో, ప్రొడ్యూసర్ రాకేష్ వర్రే

జన తెలంగాణ సినిమా

- మాయలేడి టైటిల్ కథకు యాప్ట్ గా ఉంటుంది. హీరోయిన్ కు కథలో ఎడ్జ్ ఉంటుంది. అయితే ఇది ఫీమేల్ సెంట్రిక్ మూవీ కాదు. కథకు బాగుంది కాబట్టే మాయలేడి టైటిల్ పెట్టాం. నా క్యారెక్టర్ బేస్ చేసుకుని కూడా టైటిల్ పెట్టుకోవచ్చు. సినిమా చూశాక మీరు కూడా ఈ టైటిల్ కరెక్ట్ అని అనుకుంటారు. రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ చిత్రమిది. కథలో ఒక ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్ ఉంటుంది. ఇంటర్వెల్ 30 నిమిషాల ముందు కథలో సాలిడ్ పాయింట్ వస్తుంది. ఇంటర్వెల్ కు మరో ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్ చూపిస్తున్నాం. అక్కడికే మనకు సినిమా థ్రిల్లింగ్ గా అనిపిస్తుంది. సాధారణంగా మొదలయ్యే కథ ఒక అసాధారణ స్థాయికి వెళ్లి మళ్లీ నార్మల్ గా ల్యాండ్ అవుతుంది.

- నాకు రొమాంటిక్, లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ ఇష్టం. నేను నా ఫ్యామిలీ మెంబర్స్ తో థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేసిన జానర్ కూడా అదే. ప్రేమించుకుందాం రా, బొమ్మరిల్లు, నిన్నే పెళ్లాడతా వంటి సినిమాలను మా కుటుంబ సభ్యులతో కలిసి చూస్తూ ఆనందించాం. నేను కూడా అలాంటి మూవీస్ నే ప్రేక్షకులకు అందించాలని ప్రయత్నిస్తున్నాను. అయితే ప్రతి కథలో ఒక కొత్తదనం ఉండేలా చూసుకుంటున్నా. పేకమేడలు, ఎవరికీ చెప్పొద్దు చిత్రాల్లో మీరు ఆ కొత్తదనాన్ని ఆదరించారు. ఈ కథలోనూ ఆ వేరియేషన్ ఉంటూనే కమర్షియల్ గా సాగుతుంది.

- ప్రస్తుతం బ్లడ్ బాత్ సినిమాలు యాక్షన్ మూవీస్ బాగా వస్తున్నాయి. నా ముందు హీరోగా రెండు ఆప్షన్స్ ఉన్నాయి. నాకు నచ్చిన ఇలాంటి సినిమాలు చేయడం లేదా ట్రెండ్ కు తగినట్లు ఇంటెన్స్ యాక్షన్ మూవీస్ చేయడం. హీరోగా కమర్షియల్ సక్సెస్ వస్తే అప్పుడప్పుడు అలాంటి సినిమాలు చేసినా తప్పులేదు. నాకు యాక్షన్ డ్రామాలు ఇష్టం కూడా. నేను జితేందర్ రెడ్డి సినిమా చేసినప్పుడు నా వయసుకు మించిన మూవీ అన్నారు. సక్సెస్ ఉన్నప్పుడు ఎలాంటి ప్రయోగాలు అయినా చేయొచ్చు. ముందు నాకు హీరోగా మంచి గుర్తింపు రావాలి. నా సినిమాలకు బిజినెస్ జరగాలి. ఒక బ్లాక్ బస్టర్ కొడితేనే అవన్నీ సాధ్యం. నేను ఆ ప్రయత్నంలోనే ఉన్నాను. మాయలేడి అలాంటి సక్సెస్ నాకు అందిస్తుందని నమ్ముతున్నా.

- వేరే ప్రొడక్షన్ కంపెనీస్ లో సినిమాలు చేయొచ్చు. కానీ టైమ్ ఎక్కువ పడుతుంది. వాళ్లకు కథ నచ్చినా ట్రెండింగ్ లో ఉన్న కథ కావాలని అంటారు. లిటిల్ హార్ట్స్ సక్సెస్ అయ్యాక అందరూ అలాంటి కథ చేద్దామని అడిగారు. అందరూ అవే చేస్తే ఆ జానర్ కూడా రొటీన్ అవుతుంది. బాహుబలిలో సేతుపతి పాత్ర నాకు మంచి గుర్తింపు తీసుకొచ్చింది. ఆ సినిమాకే చాలా టైమ్ పట్టింది. నేను ఇంకా ఆలస్యం చేస్తే క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా మిగిలిపోయే ప్రమాదం ఉంది. అందుకే హీరోగా కొనసాగేందుకే మొగ్గు చూపిస్తున్నా. రీసెంట్ గా గోపీచంద్, సంకల్ప్ రెడ్డి కాంబో మూవీలో ఒక మంచి క్యారెక్టర్ చేశాను.

- నేనే ప్రొడ్యూసర్ కాబట్టి కథ పరంగా జాగ్రత్తలు తీసుకుంటా. ప్రొడక్షన్ వైజ్ ఎంత వీలైతే అంత తక్కువలో క్వాలిటీలో రాజీ పడకుండా మూవీ చేయాలనుకుంటా. మార్కెటింగ్ లోనూ దగ్గరుండి చూసుకుంటా. మా సినిమాకు కొన్ని బిజినెస్ డీల్స్ జరిగాయి. ఇండస్ట్రీ పరంగా చూస్తే థియేట్రికల్, ఓటీటీ బిజినెస్ గతంలో కంటే చాలా తగ్గిపోయింది. నా గత చిత్రాలకు పెట్టిన డబ్బులు తిరిగి వచ్చాయి. అవి సేఫ్ ప్రాజెక్ట్స్ గా చెప్పుకోవచ్చు.

- హీరోయిన్ మధుమిత ఈ చిత్రంలో రూప, ఆశ అనే రెండు క్యారెక్టర్స్ లో నటించింది. ఆమె చాలా ఎనర్జిటిక్ గా పర్ ఫార్మ్ చేసింది. నాకు రూప క్యారెక్టర్ ఇష్టం. ట్రైలర్ ఆమె క్యారెక్టర్ మీరు చూసింది చాలా తక్కువ. థియేటర్ లో బాగా ఎంజాయ్ చేస్తారు. ఆశ క్యారెక్టర్ సాఫ్ట్ గా ఉంటుంది. విశాల్ చంద్రశేఖర్ మ్యూజిక్ మా సినిమాకు ఒక హైలైట్ గా నిలుస్తుంది. ఆయన కథ విన్న వెంటనే నచ్చి సినిమాకు వర్క్ స్టార్ట్ చేద్దామన్నారు.

- నెల రోజుల ముందు నుంచీ రిలీజ్ ప్లాన్ చేస్తున్నాం కాబట్టి మా సినిమాకు థియేటర్స్ బాగానే దొరికాయి. ఏపీ, తెలంగాణలో దిల్ రాజు గారు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. మా సినిమాను భారీ ఎత్తున కాకుండా కాంపాక్ట్ గా రిలీజ్ చేస్తున్నాం. యూఎస్ లో కూడా తెలుగువాళ్లు ఎక్కువ ఎక్కడ ఉన్నారో చూసి ఆ లొకేషన్స్ లో రిలీజ్ చేస్తున్నాం. ఈ వారం 13 సినిమాలు రావాల్సిఉంది. ఇప్పుడు కొన్ని వెనక్కి తగ్గాయి. దాదాపు 7 సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. మా మూవీ కంటెంట్ మీద నమ్మకంతో ఉన్నాం. ఎన్ని సినిమాలు ఉన్నా స్ట్రాంగ్ కంటెంట్ ఉన్న మూవీ నిలబడుతుంది అని నమ్ముతున్నాం.

'పోకిరి' లెవల్ ట్విస్ట్.. 'సీన్' మూవీ లీక్‌పై గుండె బద్దలైందన్న దర్శకుడు

ప్రస్తుతం ఓ సినిమా హిట్ అయితే చాలు సీక్వెల్స్ ప్రీక్వెల్స్ అంటూ దర్శక-హీరోలు ఊదరగొట్టేస్తుంటారు. ఒక వేళ హిట్టయిన సినిమాకు సీక్వెల్స్ రావాలంటే ఏళ్లకు ఏళ్లు వేచి చూడాల్సిన పరిస్థితి. బ్లాక్‌బస్టర్స్ సినిమాలు తీసి, వాటికి సీక్వెల్స్ తీసే అవకాశమున్నా చేయనని అంటున్నారు దర్శకుడు జితూ మాధవన్. సూర్య కథానాయకుడిగా ఇటీవల ఆయన దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'సీన్'. అటు తమిళం, ఇటు తెలుగులోనూ మంచి విజయాన్ని అందుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ఓ ప్రెస్‌మీట్‌లో జితూ మాట్లాడుతూ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.



నేను ప్రకటించలేదు..

"నేను ఇప్పటికే 'రోమాంచమ్2' ప్రకటించా. 'ఆవేశం2', 'సీన్2' అన్నీ ఊహాగానాలే. నేను వాటిని ప్రకటించలేదు. నేను తీసే సినిమాల్లో కథ కొనసాగితే బాగుంటుందన్న అభిప్రాయం ప్రేక్షకులకు కలిగించాలనుకున్నా. అందుకే సీన్, ఆవేశం సినిమాలకు కొనసాగింపు ఉండేలా ముగింపు ఉంటుంది" అని అన్నారు. కథ చెప్పడంలో ఇదొక వైవిధ్యమైన పద్ధతి. దాని వల్ల ప్రేక్షకుడి దృష్టి కోణంలో పాత్రలు సజీవంగా ఉంటాయి. ఇప్పుడిదే సీక్వెల్స్‌పై వార్తలు రావడానికి కారణమైందట. "ఒకానొక దశలో 'ఆవేశం-2'పై చర్చ జరిగింది. కానీ, అదేమీ ముందుకు వెళ్లలేదు. ఆ తర్వాత ఎప్పుడూ దాని గురించి ఆలోచించలేదు. ఒక సినిమాకు సీక్వెల్ తీయాలంటే చాలా అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. సరైన సమయంలో అది జరుగుతుంది" అని జితూ చెప్పుకొచ్చారు.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775